# స్వరాష్ట్రంలోనే తండాల అభివృద్ధి

**తండాలను పంచాయతీలు చేసిన ఘనత సీఎం కెసిఆర్‌దే .. బాలానగర్ మండలం ఊటకుంట తండా నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి**

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, మే 15 ప్రభాతవార్త :** తెలంగాణ వచ్చాకే తండాలు అభివృద్ధి చెందాయని, తండాలను పంచాయతీలుగా మార్చిన ఘనత సీఎం కెసిఆర్‌ది అని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి తెలిపారు. బాలానగర్ మండలంలోని ఊటకుంట తండా గ్రామ పంచాయతీ నూతన భవనాన్ని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వరాష్ట్రంలో గిరిజనులకు సర్పంచ్‌లుగా అవకాశం రావడంతో తండాలు సైతం స్వయంపాలన దిశగా అడుగులు వేస్తున్నాయన్నారు. నేడు తండాలకు ఏం కావాలో ఆ నిర్ణయం తీసుకునే అధికారం గిరిజనులకే దక్కిందన్నారు. తండాలను, మారుమూల గూడెంలను పంచాయతీలుగా మార్చడంతో పాలన మరింత చేరువైందని, పారిశుద్ధ్యం సైతం మెరుగైందన్నారు. గిరిజనులకు అధికారం కట్టబెట్టిన ఘనత ముఖ్యమంత్రి కెసిఆర్‌దేనని అన్నారు. కార్యక్రమంలో గిరిజన కార్పోరేషన్ ఛైర్మన్ వాల్యానాయక్, డిసిఎంఎస్ ఛైర్మన్ పట్ల ప్రభాకర్‌రెడ్డి, ఎంపిటిసి అభిమన్యురెడ్డి, అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



ఊటకుంట పంచాయతీ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే


మహబూబ్‌నగర్ వార్త



నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట


## ప్రజావాణి ఫిర్యాదులను స్వీకరించిన జిల్లా కలెక్టర్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మే 15 ప్రభాతవార్త:** ప్రజావాణి కార్యక్రమం ద్వారా ఫిర్యాదు దారుల నుంచి అందిన ఫిర్యాదులను స్వీకరించి సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ ప్రజా వాణి సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదు దారుల దరఖాస్తులను ఆయన స్వీకరించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. స్వీకరించిన ప్రతి ధరఖాస్తును పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని అధికారులకు సూచించారు.




ప్రజావాణిలో ఫిర్యాదులను స్వీకరిస్తున్న కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్

ధరణి సమస్యలపై వచ్చిన ఫిర్యాదులను కలెక్టర్ లాగిన్‌లో ఉన్న ధరఖాస్తులను నేరుగా అప్పటికప్పుడే జిల్లా కలెక్టర్ పరిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ మనుచౌదరి, పీడీ డీఆర్డీఏ నర్సింగరావు, సీపీఓ భూపాల్‌రెడ్డి, జిల్లా అధికారులు తదితరులు ఉన్నారు.

## కోయిల్‌కొండ మండలాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తా: ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి

**కోయిల్‌కొండ, మే 15 ప్రభాతవార్త :** కోయిల్‌కొండ మండలాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని నారాయణపేట ఎమ్మెల్యే ఎస్. రాజేందర్‌రెడ్డి స్పష్టం చేశారు. సోమవారం మండలంలోని దమాయపల్లి, గార్లపాడు, కేశవాపూర్, పారుపల్లి, శేరి వెంకటాపూర్, అంకిళ్ల, కోయిల్‌కొండ తదితర గ్రామాలలో ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డిలు పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించారు. మండలాన్ని అభివృద్ధి పరిచేందుకు కోట్లాది రూపాయల నిధులు వెచ్చించి మండలాన్ని అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు.



శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే ఎస్. రాజేందర్‌రెడ్డి

మండలాన్ని ఇప్పటికే ఎంతో అభివృద్ధి చేశానని మరింత అభివృద్ధి చేసేందుకు తనవంతు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే సోదరుడు, బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త ఎస్. రవిందర్‌రెడ్డి, ఎంపిపి శశికళ, జడ్పీటిసి విజయభాస్కర్‌రెడ్డి, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బి.కృష్ణ, మండల సింగిల్‌విండో ఛైర్మన్ శ్రీనివాస్‌రెడ్డిలు, మండల వైస్ ఎంపిపి బి. కృష్ణ, సర్పంచ్‌లు బత్తుల మొగులయ్య, ఆంజనేయులు, కె. హనుమంతు, మాణిక్యమ్మ, యాదయ్య యాదవ్, రజిత రవిందర్‌రెడ్డి, సుందరమ్మ మోహన్‌రెడ్డి, మండల బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షులు లక్కిగౌడ్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

## శాశ్వత పరిష్కారం చూపించాలి..

**ప్రజావాణిలో ఫిర్యాదులు స్వీకరించిన కలెక్టర్ జి. రవినాయక్**

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, మే 15 ప్రభాతవార్త :** ప్రజావాణి ద్వారా స్వీకరించిన ఫిర్యాదులకు శాశ్వత పరిష్కారాన్ని చూపించాలని జిల్లాకలెక్టర్ జి.రవినాయక్ అధికారులతో అన్నారు. ప్రజావాణి కార్యక్రమంలోభాగంగా సోమవారం ఆయన సమీకృత జిల్లా అధికారుల భవన సముదాయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించారు. ఫిర్యాదుల పరిష్కారంలో భాగంగా భూములకు సంబంధించిన ఫిర్యాదులపై సంబంధిత తహసిల్దార్‌లతో జిల్లా కలెక్టర్ విడియో కాన్ఫరెన్స్ ద్వారా ఫిర్యాదుదారుల సమక్షంలోనే మాట్లాడి వారి సమస్యలను పరిష్కరించాలని సూచించారు.



ఫిర్యాదులు స్వీకరిస్తున్న కలెక్టర్ జి.రవినాయక్

కొంతమంది ఫిర్యాదుదారులు వారి సమస్యల పరిష్కారానికి మళ్లీ మళ్లీ ప్రజవాణికి వస్తున్నారని, అలా కాకుండా ప్రజావాణి ఫిర్యాదులకు శాశ్వత పరిష్కారం దిశగా అధికారులు చర్యలు తీసుకుంటే బాగుంటుందని కలెక్టర్ సూచించారు. ఈ నెల 15 నుండి 17వరకు మండల స్థాయిలో, 22 నుండి 24 వరకు జిల్లాస్థాయిలో సీఎం కప్ క్రీడా పోటీలు నిర్వహిస్తున్నందున పోటీల నిర్వహణలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని ఎంపిడిఓలను ఆదేశించారు. సోమవారం అన్ని మండలాలలో పోటీలు ప్రారంభమైనందున పోటీలకు సంబంధించిన వివరాలను ఫొటోలతో సహా జిల్లా పరిషత్ సీఈఓకు పంపించాలని ఆదేశించారు. మండల స్థాయిలో ఎంపికైన బృందాలను జిల్లాస్థాయికి పంపించాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. క్రిస్టియన్‌పల్లికి చెందిన నిచల్‌రాజు (13) అనే యువకుడు 6 సంవత్సరాల వయసు నుండి మెదడులో రక్తం గడ్డకట్టడం వల్ల బాధపడుతుండగా, శస్త్రచికిత్స నిమిత్తం కలెక్టర్‌ను కలువగా అవసరమైన ఆర్థిక సహకారం అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ కె. సీతారామారావు, ఆర్డీఓ అనిల్‌కుమార్, డిఆర్‌డిఓ యాదయ్య, జడ్పీ సీఈఓ జ్యోతి, జిల్లా అధికారులు ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల వద్దనుండి ఫిర్యాదులు స్వీకరించారు.

## భవిష్యత్తు యువతరానిదే : డీకె అరుణ

**గద్వాల ప్రతినిధి, మే 15 ప్రభాతవార్త :** గద్వాల పట్టణంలోని డికె బంగ్లాలో గద్వాల మండలం పరుమాల గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు భారీ సంఖ్యలో భారతీయ జనతా పార్టీలో చేరగా వారికి బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ పార్టీ కండువా కప్పి బిజెపి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా డికె అరుణ మాట్లాడుతూ నిరుద్యోగులను బిఆర్ఎస్ పార్టీ నట్టేట ముంచిందని, కెజి టు పిజి విద్యలేదు, ఇంటికో ఉద్యోగం లేదు, నిరుద్యోగ భృతి లేదు, కనీసం పరీక్షలు కూడా సరిగ్గా నిర్వహించడం రాని ఈ ప్రభుత్వానికి యువకుల సత్తా ఏంటో రాబోయే ఎన్నికల్లో నిరూపించాలన్నారు.



పార్టీలో చేరిన వారితో డికె అరుణ

ఈ ప్రభుత్వం అన్నివర్గాల ప్రజలను దొంగహామీలతో, మాయ మాటలతో ప్రజలను మభ్యపెడుతూ మోసం చేస్తున్నారని అన్నారు. మీకు అండగా నేనున్నానని, భారతీయ జనతా పార్టీ అండగా ఉంటుందని, మీకు ఏ కష్టం వచ్చినా మీకు అండగా ఉంటానని భరోసా కల్పించడం జరిగింది. పార్టీలో చేరిన వారిలో వై. వంశీ, సటికబాబు, నర్సింహ, లక్ష్మణ్, వరుణ్, రాజు, జమ్మన్న, రాందాస్, రాములు, మహేష్, శ్రీకాంత్, ప్రభుదాసు, పరుష, ప్రేమ్‌కుమార్, చందు, సంజయ్, నాగరాజు, రాములు, దౌలమ్మ, ఎస్తెరమ్మ, లక్ష్మిదేవి, తిమ్మక్క తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రామచంద్రా రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గడ్డం క్రిష్ణరెడ్డి, పట్టణ అధ్యక్షుడు బండల వెంకటరాములు, జిల్లా బిజెవైఎం అధ్యక్షుడు మిర్జాపురం వెంకటేశ్వర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, రాజశేఖర్‌రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు పూడూరు నరెందర్‌రెడ్డి, సత్యనారాయణరెడ్డి, పాండురంగారెడ్డి, శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు.

# తాళం వేస్తున్నారా.. అయితే జాగ్రత్త..!

- లాక్ వేసిన ఇండ్లే టార్గెట్‌గా చోరీలు
- విలువైన ఆభరణాలు, డబ్బులు ఇంట్లో పెట్టరాదు..
- కాలనీల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి
- అపరిచితులపట్ల అప్రమత్తంగా ఉండాలి
- జిల్లాలో 99చోరీ కేసులు నమోదు
- సూచనలు జారీచేసిన పోలీస్ శాఖ

**తాళం వేసిన ఇండ్లే టార్గెట్‌గా దొంగలు చోరీకి యత్నిస్తున్నారు.. రెండు రోజులు కాలనీలు, వార్డుల్లో తిరగడం, జనసంచారం లేని, తాళం వేసిన, ఇంటి ముందు చెత్త చెత్తగా ఉన్నా కూడా ఎవరూ లేరని భావించి మరీ అలాంటి ఇండ్లను గమనించి మరీ దొంగతనానికి పాల్పడుతున్నట్లు పోలీసులు చెబుతున్నారు. అయితే సెలవుల్లో ఊర్లకు వెళ్లినప్పుడు మాత్రం ఇంటి చుట్ట పక్కల వారికి చెప్పి వెళ్లాలని, సీసీ కెమెరాలు బిగించాలని, ఇంట్లో విలువైన ఆభరణాలు, డబ్బులు ఉంచరాదని పోలీసులు పదే పదే చెబుతున్నారు.**

***- మహబూబ్‌నగర్ ప్రతినిధి, మే 15,ప్రభాతవార్త***

ఎండా కాలం వచ్చిందంటే నిత్యం ఏదో ఒక చోట దొంగతనం జరగడం పరిపాటిగా వస్తున్నది. పోలీసులు ఓ వైపు అవగాహన కల్పిస్తున్నా ప్రజల్లో ఆశించిన మేర మార్పు రాకపోవడంతో చోరీలు ఎక్కువగా జరుగుతున్నట్లు తెలుస్తున్నది. గత నాలుగు నెలల్లో జల్లాలో 99 కేసులు నమోదు అయినట్లు పోలీస్ అధికారులు చెబుతున్నారు. ఇందులో మహబూబ్‌నగర్, జడ్చర్ల పోలీస్ స్టేషన్ పరిధిలోనే ఎక్కువగా నమోదు కావడం గమనార్హం. పట్టణ జనాభా ఎక్కువ ఉన్న చోటే దొంగలు తమ తడాకా చూపేందుకు యత్నిస్తుంటారు. అయితే ప్రస్తుతం వేసవి కావడం అందులోనూ విద్యాసంస్థలకు సెలవులు ఉండడంతో గ్రామాలకు వెళ్లేందుకు మొగ్గు చూపుతుంటారు. దొంగలు కూడా ఇదే అదునుగా భావించి చోరీలకు యత్నిస్తుంటారు.


**ఇవీ సూచనలు..**

- సెలువుల్లో బయటకు వెళ్తున్నప్పుడు సెక్యూరిటీ లాకింగ్‌మోషన్ సెన్సార్, సెంట్రల్ లాకింగ్ సిస్టమ్ కలిగిన తాళాన్ని ఏర్పాటు చేసుకోవాలి
- కచ్చితంగా ఊరికి వెళ్లాల్సి వచ్చిందంటే స్థానిక పోలీస్ స్టేషన్‌లో సమాచారం అందించాలి
- కాలనీల్లో అనుమానాస్పదంగా ఎవరైనా కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలి.
- వాహనాలను ఇంటి ఆవరణలోనే పార్క్ చేయాలి.
- ద్విచక్ర వాహనాలకు లాక్‌తోపాటు గొలుసుతో కూడిన తాళాన్ని వేసుకోవాలి.
- గుర్తు తెలియని వాళ్లకు ఇల్లు అద్దెకు ఇవ్వడంకాని, పనిలో పెట్టుకోవడం కాని చేయరాదు.
- ఇంటి ఆవరణలో , వెళ్లే దారిలో సీసీ కెమెరాలు అమర్చుకోవడం మంచిది.
- బంగారు ఆభరణాలు ధరించి గుడికి, ఫంక్షన్లకు వెళ్లేటప్పుడు కూడా జాగ్రత్తంగా ఉండాలి
- సెల్‌ఫోన్ దొంగతనం జరిగితే ఇప్పటికే తెలిపిన విధంగా సీఐఆర్ పోర్టల్‌లో ఫిర్యాదు నమోదు చేసిన సదరు స్టేషన్‌లో ఫిర్యాదు నెంబర్‌ను తెలియపర్చాలి.

**ప్రజలు అప్రమత్తంగా ఉండాలి..**

అపరిచిత వ్యక్తులు తమ పరిసర ప్రాంతాల్లో ఎక్కడ కనిపించినా 100కు డయల్ చేయండి. సెలవుల్లో బయటకు వెళ్తున్నప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలి. సెల్‌ఫోన్ చోరీ జరిగితే వెంటనే సీఈఐఆర్ పోర్టల్‌లో ఫిర్యాదు చేయాలి. ఇటీవలే 45ఫోన్లు రికవరీ చేశాం. ఇంటి పరిసరాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం చాలా మంచిది. బంగారు ఆభరణాలు ధరించి ఫంక్షన్లకు, ఆలయాలు వెళ్లేటప్పుడు జాగ్రత్తగా ఉండాలి.

***- నరసింహ, ఎస్పీ, మహబూబ్‌నగర్***



## పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన...

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మే 15 ప్రభాతవార్త:** తాడూర్ మండలంలోని అల్లాపూర్ గ్రామంలో ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి సోమవారం విస్తృతంగా పర్యటించారు. గ్రామంలో రూ.22లక్షల నిధులతో నిర్మించిన రైతు వేదిక, రూ.18 లక్షలతో నిర్మించిన నూతన గ్రామ పంచాయతీ భవనం, రూ.10 లక్షలతో నూతన అంగన్‌వాడీ భవనం, రూ.12,60 లక్షలతో వైకుంఠ దామం, రూ.8లక్షలతో పల్లె ప్రకృతి వనం, రూ.40లక్షలతో పలు కాలనీల్లో చేపట్టిన సీసీ రోడ్డు పనులను ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి గ్రామ సర్పంచ్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు దూరదృష్టితో పల్లె ప్రగతి కార్యక్రమం చేపట్టి గ్రామాల రూపు రేఖలు మార్చారన్నారు. ఇప్పటి వరకు అల్లాపూర్ గ్రామంలో రూ.5.54 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామని, గ్రామానికి జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో అవార్డు రావడం చాలా సంతోషకరమన్నారు. మేడిపూర్ నుంచి అల్లాపూర్ వరకు రూ.2.85 లక్షలతో 3కిలో మీటర్లు కొత్తగా బీటీ రోడ్డు మంజూరైందని, త్వరలో రోడ్డు పనులు ప్రారంభిస్తామన్నారు. ప్రజల్లో ప్రేమాభిమానం, అప్యాయత పొందిన వారే నిజమైన అదృష్టవంతుడు, ఐశ్వర్య వంతులన్నారు. పల్లెల రూపు రేఖలు మారాయి, ఎన్నో ఏళ్ల తర్వాత పల్లెకు వచ్చిన వారు ఆశ్చర్యం కలిగేలా పల్లెల్లో మార్పు వచ్చాయన్నారు. తెలంగాణ వచ్చిన తర్వాత స్వయం పాలనలో ఇక్కడి సమస్యలని పరిష్కారమయ్యాయి. వ్యవసాయం కోసం 24 గంటల పాటు ఉచిత కరెంట్ అందిస్తున్నామని, సాగు పెట్టుబడి కోసం రైతుబంధు అందజేస్తున్నామన్నారు. తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలతో రైతులతో పాటు తెలంగాణ ప్రజలు సంతోషంగా ఉన్నారని, తెలంగాణలో అమలవుతున్న సంక్షేమ కార్యక్రమాలు బీజేపీ, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో అమలు కావడం లేదన్నారు.



రైతు వేదిక భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి

అదే విధంగా తాడూర్ మండలంలోని మేడిపూర్ గ్రామంలో రూ.20లక్షలతో కొత్తగా నిర్మించిన సీసీ రోడ్లు ప్రారంభించి, రూ.10లక్షలతో నిర్మించిన మత్స్య పారిశ్రామిక సహకార సంఘం నూతన భవనాన్ని ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి ప్రారంభించారు.

**ఎంపీడీఓ కార్యాలయ భవన నిర్మాణానికి శంకుస్థాపన**

తాడూర్ మండల కేంద్రంలో రూ.15లక్షల నిధులతో చేపడుతున్న నూతన ఎంపీడీఓ కార్యాలయ భవన నిర్మాణానికి ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి భూమిపూజ చేసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పనులను వెంటనే ప్రారంభించి నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు ఉన్నారు.



సీసీ రోడ్లకు శంకుస్థాపన చేసి ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే



నూతన ఎంపీడీఓ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే

## ఉత్సాహంగా సీఎం కప్ క్రీడలు ప్రారంభం..

**బాలానగర్, భూత్పూర్‌లో ప్రారంభించిన ఎమ్మెల్యేలు లక్ష్మారెడ్డి, ఆల వెంకటేశ్వర్‌రెడ్డిలు**



భూత్పూర్‌లో క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఎమ్మెల్యే ఆల



బాలానగర్‌లో వాలీబాల్ ఆడుతున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, మే 15 ప్రభాతవార్త :** గ్రామీణ క్రీడాకారుల్లో ప్రతిభను వెలికి తీసేందుకు తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన సీఎం కప్ క్రీడా పోటీలను మండల కేంద్రాల్లో ఎమ్మెల్యేలు ప్రారంభించారు. భూత్పూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సీఎం కప్ 2023 క్రీడల ప్రారంభోత్సవం కార్యక్రమంలో దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి పాల్గొని క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ గ్రామీణ స్థాయిలో క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ముఖ్యమంత్రి కెసిఆర్ ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జాతీయ స్థాయిలో సత్తా చాటిన వెల్కిచర్ల, కొత్తగొల్ల మహేశ్వరిని ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అభినందించారు. సీఎం కప్ నిర్వహణలో రాష్ట్రస్థాయిలో దేవరకద్ర నియోజకవర్గానికి చెందిన క్రీడాకారులు గెలుపొందితే తనవంతుగా రూ. 50,116 బహుమతిగా అందిస్తానని ప్రకటించడం జరిగింది.

**గ్రామీణుల ప్రతిభ వెలికి తీసేందుకే : ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి**

ఆటలపై ఆసక్తి ఉండి, ప్రతిభ ఉండి వెలుగులోకి రాలేకపోయిన క్రీడాకారుల కోసం తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా సీఎం కప్ క్రీడలను నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి తెలిపారు. బాలానగర్ మండల కేంద్రంలో సీఎం కప్ క్రీడలను ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ప్రారంభించి అనంతరం వాలీబాల్ ఆడి క్రీడాకారులను ఉత్సాహ పరిచారు. జిల్లా, రాష్ట్రస్థాయికి వెళ్లాలని ఆకాంక్షించారు.

## అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలి

**నారాయణపేట జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**

**నారాయణపేట ప్రతినిధి, మే 15 ప్రభాతవార్త :** తహసిల్దార్లతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడు తూ కార్యాలయానికి సమయానికి చేరుకోవాలన్నారు. సోమవారం ఉదయం విడియో కాన్ఫరెన్స్ హాల్‌లో తహసిల్దార్, నాయబ్ తహసిల్దార్‌లతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులు కార్యాలయానికి ఏ సమయంలో వస్తున్నారు ఎంత సమయం కార్యాలయంలో ఉంటున్నారు అనే విషయాలు ప్రతిది తన దృష్టికి వస్తుందని పేర్కొన్నారు. అవకతవకలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. దళారులను గుర్తించి వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే మీ సేవ కేంద్ర నిర్వాహకులు అధిక డబ్బులు వసూలు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని అధకారులను ఆదేశించారు. తమ దగ్గరకు వచ్చే ప్రజలను వారి సమస్యలను సవినయంగా విని వారి సమస్య పరిష్కారం అయ్యేటట్లు చూడాలన్నారు. తమ పరిధిలో ఉన్నవాటిన వెంటనే పరిష్కరించాలన్నారు. సమావేశంలో పిఎస్‌నాగేంద్రప్రసాద్, సూపరింటెండెంట్ జగదీష్, బాలచందర్, తహసిల్దార్లు, డిటిలు పాల్గొన్నారు.



విడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న కలెక్టర్

## బాధితులకు అండగా ఉంటాం..

**సమస్యల పరిష్కారానికి కృషిచేస్తాం :ఎస్పీ నరసింహ**

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, మే 15 ప్రభాతవార్త :** ప్రజల సమస్యల పరిష్కారానికి పోలీస్‌శాఖ చిత్తశుద్ధితో పని చేస్తుందని, బాధితులకు అండగా ఉంటూ ఫిర్యాదులపై వెంటనే చర్యలు తీసుకుంటామని ఎస్పీ కె.నరసింహ అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ప్రజావాణి సందర్భంగా వివిధ పోలీస్ ప్రధాన కార్యాలయంలో ప్రజావాణి సందర్భంగా వివిధ సమస్యలపై వచ్చిన 18 ప్రజా ఫిర్యాదులను ఎస్పీ స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్పీ ప్రజావాణిలో బాధితుల నుండి వచ్చిన ఫిర్యాదులపై సంబందిత పోలీస్ స్టేషన్ల అధికారులతో మాట్లాడారు. పోలీస్ పరిధిలోని ప్రతి అంశాన్ని పరిష్కరించడం, బాధితులకు న్యాయం చేయడంలో వేగంగా చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను ఎస్పీ ఆదేశించారు. పిర్యాదుదారులు సివిల్ వివాదాలను కోర్టులోనే పరిష్కరించుకోవాల్సిందిగా సూచించారు. బాధితులకు ఖచ్చితంగా న్యాయం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ రాములు, ఎఆర్ అదనపు ఎస్పీ సురేష్‌కుమార్, సిసిఎస్‌డి ఎస్పీ లక్ష్మణ్ పాల్గొన్నారు.



ఫిర్యాదులు స్వీకరిస్తున్న ఎస్పీ నరసింహ

## ప్రతి ఫిర్యాదు పట్ల స్పందిస్తాం:జిల్లా ఎస్పీ

**గద్వాల ప్రతినిధి, మే 15 ప్రభాతవార్త :** గ్రీవెన్స్ డే ద్వారా ప్రతి ఫిర్యాదుపై స్పందించి బాధితులకు న్యాయం అందించే విధంగా పని చేయడమే తమ లక్ష్యమని జిల్లా ఎస్పీ కె.సృజన తెలిపారు. సోమవారం జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి జిల్లా పోలీస్ కార్యాలయానికి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి 9 ఆర్జీలు స్వీకరించి ఆయా పోలీస్ స్టేషన్‌ల అధికారులకు ఫోన్‌చేసి బాధితుల సమస్యల ను పరిష్కరించాలని ఆదేశించారు. భూ తగాదాలు, ఆస్తి తగాదాల విషయంలో చట్ట ప్రకారం, నిబంధనలకు అనుగుణంగా నడుచుకుంటూ బాధితులకు సత్వర న్యాయం అందించే విధంగా చూడాలని సూచించారు. గ్రీవెన్స్ డే ఫిర్యాదులు ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలందిస్తున్నామన్నారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ నిర్వహిస్తూనే అసాంఘిక శక్తులు, నేరస్తుల పట్ల కఠిన వైఖరి అవలంబిస్తూ శాంతి భద్రతల సమస్య తలెత్తకుండా చూస్తామని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం -మిగతా2లో..



ఫిర్యాదులు స్వీకరిస్తున్న జిల్లా ఎస్పీ

## రైతులను వెంటనే ప్రభుత్వం ఆదుకోవాలి...

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మే 15 ప్రభాతవార్త:**అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను వెంటనే నష్ట పరిహారం చెల్లించి ప్రభుత్వం ఆదుకోవాలని కిసాన్ సెల్ నాగర్‌కర్నూల్ జిల్లా ఇన్‌చార్జి మోహన్‌రెడ్డి, టీపీసీసీ సభ్యులు బాలగౌడ్‌లు పేర్కొన్నారు. కిసాన్ సెల్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రైతులను వెంటనే ఆదుకోవాలని కోరుతూ కలెక్టర్‌కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో విధాలుగా నష్టం చేస్తుందని, సకాలంలో గింజలు కొనుగోలు చేయకుండా అలసత్వపు ధోరణికి పాల్పడుతుందని, తడిచిన ధాన్యం తరువు లేకుండా ప్రతి గింజను కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. రైతులకు రుణమాఫీ చేయాలని, రైతుబంధు రాని వారికి వెంటనే రైతు బంధు డబ్బులను వారి ఖాతాల్లో జమ చేయాలన్నారు. పంట నష్ట పరిహారం ప్రతి రైతుకు అందించాలని, రైతు భీమా 57 సంవత్సరాలు పైబడిన వారికి కూడా వర్తించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. వినతి పత్రం అందించిన వారిలో కాంగ్రెస్ నాయకులు అర్థం రవి, రంగస్వామి, పాండు, కోటయ్య, లక్ష్మయ్య, మల్లయ్యగౌడ్, నారాయణగౌడ్, సంతోష్‌రావు తదితరులు ఉన్నారు.



## నిరంతరం ప్రజా సేవకే నా జీవితం అంకితం...

### మార్నింగ్ వాకలో ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుంటున్న సుంకిరెడ్డి రాఘువేందర్‌రెడ్డి

**కల్వకుర్తి, మే 15 ప్రభాతవార్త:**నిరంతరం ప్రజా సేవకే నా జీవితం అంకితమని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి స్పష్టం చేశారు. కల్వకుర్తి నియోజకవర్గ కేంద్రంలో సోమవారం మార్నింగ్ వాక్‌లో భాగంగా కాలనీలను పరిశీలించి అక్కడ ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. టీ కొట్టు వద్ద టీ తాగి ప్రజలతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. అమెరికా పౌరసత్వాన్ని సైతం వదులుకొని తన మాతృభూమి సేవకై తన కల్వకుర్తి నియోజకవర్గ అభివృద్ధిని అకాంక్షిస్తూ అడుగు వేశానని, తన అడుగులో ఎన్ని అవరోధాలు ఎదురైనా ఎదుర్కొవడానికి సిద్ధంగా ఉన్నానని పేర్కొన్నారు. ఇక్కడే ఉంటూ అభివృద్ధికి బాటలు వేస్తానని, ప్రజలందరి ఆశీస్సులతో గడప గడపకు తిరిగి వారి దీవెనలు పొందుతానన్నారు.



## విత్తనాలు, ఎరువుల షాపులను తనిఖీ చేసిన మండల వ్యవసాయ అధికారిని శ్రీలత, ఎస్సై శేఖర్‌రెడ్డి

**ధరూర్,మే 15 ప్రభాతవార్త :** మండల కేంద్రంలో ఎరువులు, విత్తనాల షాపులను మండల వ్యవసాయ అధికారిణి శ్రీలత,ఎస్సై కలిసి మండలంలోని విత్తనాల షాపులను తనిఖీ చేశారు. నకిలీ విత్తనాలు, ఎక్స్‌పైర్‌డేట్, అమ్మినట్లయితే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. అలాగే ఊర్లలో నకిలీ విత్తనాలు లూజుగా అమ్మినట్లయితే వారిపై కేసు పెట్టడం జరుగుతుంది. కావున రైతులు లూజుగా ఉన్న విత్తనాలు కొనరాదని రైతులు విత్తనాలు సీడ్‌షాపులలో మాత్రమే తీసుకోవాలని కొన్న తర్వాత తప్పనిసరిగా బిల్లు తీసుకోవాలని,విత్తన సంచులను ఆ సీజన్ ముగిసే వరకు దాచి ఉంచుకోవాలని ముఖ్యంగా పత్తివిత్తనాలు లూజుగా కొనకూడదని అమ్మితే అమ్మిన వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని ఎమ్మార్పీ కంటే ఎక్కువ అమ్మకూడదని తెలిపారు.



## రాజీవ్ గాంధీ యూత్ ఆన్‌లైన్ క్విజ్ కాంపిటీషన్

**మహబూబ్‌నగర్ ప్రతినిధి,మే15,ప్రభాతవార్త:** తెలంగాణ నిరుద్యోగ యువత కోసం కాంగ్రెస్ ప్రవేశపెట్టిన హైదరాబాద్ యూత్ డిక్లరేషన్ స్ఫూర్తి తెలంగాణ యువశక్తిని మేలుకొల్పే దిశగా జూన్ 2 ను నిర్వహించే రాజీవ్ గాంధీ యూత్ ఆన్‌లైన్ క్విజ్ కాంపిటీషన్ కోసం మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన నియోజకవర్గాల పరిధిలోని యువత,విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని డీసీసీ అధ్యక్షుడు జి మధుసూదన్‌రెడ్డి పిలుపునిచ్చారు. పోటీలో పాల్గొనే యువత 7661899899 నెంబర్‌కు మిస్డ్ కాల్ ఇవ్వాలని , అనంతరం వెంటనే వెబ్ లింక్‌ను పొందుతారని తెలిపారు. అసెంబ్లీ మహిళా టాపర్‌కు ఎలక్ట్రిక్ స్కూటీ బహుమతిగా అందజేస్తారని తెలిపారు. పోటీలో పాల్గొన్న ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి ప్రథమ బహుమతి కింద ల్యాప్ టాప్, ద్వితీయ బహుమతి స్మార్ట్ ఫోన్, తృతీయ బహుమతి కింద ట్యాబ్‌తో ప్రోత్సాహక బహుమతులు అందజేస్తారని తెలిపారు. ఇలా 10 స్మార్ట్ వాచ్‌లు, 10 ఇయర్ పాడ్‌లో, 10 హార్డ్ డ్రైవ్‌లు, 10 పవర్ బ్యాంకులు ప్రోత్సాహక బహుతులుగా అందజేస్తామన్నారు. 16నుంచి 35 సంవత్సరాల కలగిన వారు అర్హులని పూర్తి వివరాలకు సెల్ 8142903456 నెంబర్‌ను సంప్రదించాలని కోరారు.

## మంత్రిపై ఎస్సీ కమిషన్‌కు ఫిర్యాదు

**మహబూబ్‌నగర్ ప్రతినిధి,మే15,ప్రభాతవార్త:** ఎస్సీ సామాజిక వర్గం థర్డ్ క్లాస్ వ్యక్తులని బహిరంగ సభలో ఎస్సీ కులాన్ని కించపర్చిన వ్యాఖ్యలు చేసినందుకు మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌పై ఎస్సీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని ఎస్సీ జాతీయ కమిషన్ వైస్ చైర్మన్ అరుణ్ జికి ఫిర్యాదు చేశారు. ఈ మేరకు మంత్రిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ బీజేపీ తెలంగాణ ప్రధాన కార్యదర్శి బంగారు శృతి, జాతీయ కార్యవర్గ సభ్యులు ఎస్సీ మోర్చా తెలంగాణ ఉపాధ్యక్షుడు శివుడు, ఎస్సీ మోర్చా పాలమూరు జిల్లా అధ్యక్షుడు కొంగలి శ్రీకాంత్ ఫిర్యాదు చేశారు.



## ప్రతి ఫిర్యాదు పట్ల స్పందిస్తాం:జిల్లా ఎస్పీ కె.సృజన

**మొదటి పేజీ తరువాయి భాగం..**

ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు. వచ్చిన ఫిర్యాదులలో కుటుంబ తగాదాలకు సంబంధించి 3 ఫిర్యాదులు భూ వివాదాలకు సంబంధించి 3 ఫిర్యాదులు, గొడవలకు సంబంధించి 1 ఫిర్యాదు, ఇతర అంశాలకు సంబంధించి 2 ఫిర్యాదులు వచ్చాయి.

## ప్రజల ఆరోగ్యం ప్రభుత్వ ధ్యేయం:కలెక్టర్

**మద్దూరు.మే 15 ప్రభాతవార్త :** మద్దూరు మండలం ఖాజీపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో ఆరోగ్య వాహిని వాహనాన్ని కలెక్టర్ కోయ శ్రీహర్ష ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వాహనం అభినందనీయమని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. జిల్లాలో ఇప్పటివరకు నారాయణపేట మండలానికే పరిమితం అయిన ఆరోగ్య వాహని సేవలు ఇప్పుడు మద్దూరు ప్రజలకు కూడా అందించడానికి నిర్వాహకులు ముందుకొచ్చారన్నారు. మద్దూరులోని 15 గ్రామ పంచాయతీలలో ఆరోగ్య సేవలు అందిస్తామన్నారు. గ్రామ పంచాయతీలకు నేరుగా వెళ్లి సేవలు అందించడం జరుగుతుందని ఇప్పటి వరకు చాలా మందికి ఉచిత వైద్య సదుపాయాలు అందించడం జరిగినదాన్ని ఇంకా ఇలాంటి సేవలు అందించాలని ఆరోగ్య వాహని సభ్యులకు సూచించారు. బస్సులోనే టెలిమెడిసిన్ ద్వారా రోగులకు ప్రత్యేక వైద్యులచే వైద్యం అందించడం జరుగుతుందన్నారు. కంటి వెలుగు పరీక్షలు చేసుకున్న వారికి కాంట్రాక్టు సంబంధించి వాటితో బాధపడుతూ ఆపరేషన్ చేసుకునే స్థాయిలేని వారికి ఉచితంగా కంటి ఆపరేషన్ చేయుటకు ముందరకు రావడం అభినందనీయమన్నారు. గ్రామాలలో ఉన్న ప్రజాప్రతినిధుల సహాయ సహకారాలు ఆరోగ్య వాహినికి ఎంతో అవసరమని జిల్లాను ఆరోగ్యంగా తీర్చిదిద్దడానికి ముందుకు రావాలని కోరారు. ఆరోగ్య వాహినిలో రక్త పరీక్షలతో పాటు డిజిటల్ స్టెతస్కోప్ ద్వారా ఈసిజి ఇంకా అనేక సౌకర్యాలు బస్సులోనే ఉంటాయని తెలిపారు. పరీక్షలకై వచ్చిన రోగులను విడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎండి డాక్టర్ల ద్వారా వైద్యాన్ని అందించడం జరుగుతుందన్నారు. కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలనచే ప్రారంభించడం జరిగింది. అనంతరం రిబ్బన్ కట్‌చేసి వాహనాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ఆరోగ్య వాహని సభ్యులు సాయిప్రతాప్, డిఎల్‌పిఒ డా. కిరిటి, ఆరోగ్య వాహిని కౌన్సిల్ సభ్యులు, గ్రామ సర్పంచ్ ఆరోగ్య సచలు పాల్గొన్నారు.



# ప్రతి ఒక్కరూ దైవ మార్గాన్ని అనుసరించాలి:కసిరెడ్డి నారాయణరెడ్డి

**కల్వకుర్తి, మే 15 ప్రభాతవార్త:** మానవాళి యొక్క సుఖ శాంతి సౌభాగ్యము, ఆయురారోగ్య, ఐశ్వర్యములను కాంక్షించి లోకోద్ధరణతత్పరులగు మహనీయుల యజ్ఞయాగాది క్రతువులు, జప, తపములు, ప్రవచనములు, భజనల ద్వారా మనలో ఆధ్యాత్మికతను పెంపొందించుటకే స్వామి వారి కళ్యాణోత్సవాలను, యజ్ఞ హోమ కార్యక్రమాలు నిర్వహిస్తుంటారని ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. కల్వకుర్తి నియోజకవర్గంలోని మాడ్గుల మండలం అందుగుల గ్రామంలోని బొడ్రాయి ప్రతిష్ట మహోత్సవ వేడుకల్లో భాగంగా విగ్రహ ప్రతిష్ట, ధ్వజస్తంభం ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాలు కన్నుల విందుగా నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా సోమవారం ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వమించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ నేటి సమాజంలో ప్రతి ఒక్కరు యాంత్రిక జీవితానికి అలవాటు పడి దైవ మార్గానికి దూరమవుతున్నారని, ప్రతి ఒక్కరు దైవమార్గాన్ని అనుసరిస్తే కుటుంబంలో, సమాజంలో సుఖ శాంతులు విరజిల్లుతాయని ఆయన పేర్కొన్నారు. సుఖమయమైన జీవితాన్ని మానవులు అలవర్చుకోవాలని, అలాంటి జీవితం ఒక్క అధ్యాత్మిక శక్తి ద్వారానే లభిస్తోందన్నారు. ఉత్సవాలకు విచ్చేసిన ఎమ్మెల్యేతో పాటు పలువురు ప్రజా ప్రతినిధులను, నాయకులన ఆలయ నిర్వాహకులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మల్లయ్యగౌడ్ అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రిలో వైద్యం చేయించుకొని ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకొని ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి మల్లయ్యగౌడ్‌ను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా కొత్త బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన ఎన్.లక్ష్మయ్యయాదవ్ పాము కాటుకు గురై మృతి చెందాడు. మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించి రూ.3వేల ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు తదితరులు ఉన్నారు.



బొడ్రాయి ఉత్సావాల్లో ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి



ఉత్సావాల్లో ఎమ్మెల్సీని సన్మానిస్తున్న నిర్వాహకులు

## తెలంగాణలో అంధత్వాన్ని నిర్మూలించడమే సీఎం కెసిఆర్ లక్ష్యం

### కంటి వెలుగు కార్యక్రమం దేశానికే ఆదర్శం

**కెటిదొడ్డి,మే 15 ప్రభాతవార్త :** మండల పరిధిలోని పాగుంట గ్రామ పంచాయతీ ఆవరణలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు కంటి వెలుగు కార్యక్రమాన్ని సర్పంచ్ సుభాషిణి విష్ణువర్ధన్‌రెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలోనే తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో అగ్రగామిగా నిలిచిందని ఇదంతా ముఖ్యమంత్రి కెసిఆర్ ముందు చూపేనని తెలిపారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే సామాజిక పరమైన అంశాలలో అభివృద్ధి చెందితే అన్ని రంగాలలో అభివృద్ధి చెందినట్లు భావించి ఇందులో భాగంగానే కంటి వెలుగు కార్యక్రమాన్ని గర్భిణీల కోసం న్యూట్రిషన్ కిట్‌ని సుఖ ప్రసవం కోసం కెసిఆర్ కిట్‌ని కిశోర బాలికల కోసం బాలామృతం కార్యక్రమాన్ని మహిళల కోసం ప్రత్యేకంగా ఆరోగ్యలక్ష్మి పథకం ప్రజల ఆరోగ్యాన్ని మెరుగుపరిచేందుకు ఆసుప త్రులలో సరైన వసతులు కల్పించడం దీంతో మనిషి సగటు ఆయుష పెరగడంతో పాటు ఆరోగ్య తెలంగాణ లక్ష్యంగా ముందుకు వెళుతు న్నారు. రాష్ట్రంలో కెసిఆర్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి అనునిత్యం ప్రజల మధ్యలో ఉంటూ ప్రజా సంక్షేమం కోసం కృషి చేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రామన్‌గౌడ్, డాక్టర్లు హరిశంకర్, రియాజ్, ఎఎన్ఎంలు, ఆశా వర్కర్లు, అంగన్‌వాడి టీచర్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



కంటి వెలుగు శిబిరం ప్రారంభిస్తున్న సర్పంచ్ సుభాషిణి విష్ణువర్ధన్‌రెడ్డి

## ప్రజల నుండి వచ్చి ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలి

### జిల్లా అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్

**గద్వాల ప్రతినిధి,మే 15 ప్రభాతవార్త :** ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్ అధికారులు, తహసిల్దార్‌లను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశం హాలులో ఏర్పాటు చేసిన ప్రజావాణిలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల ద్వారా 46 ఫిర్యాదులను స్వీకరించారు. వీటిలో ఆసరా పెన్షన్‌కు సంబంధించి 3 దరఖాస్తులు, భూ సమస్యలపై 39 దరఖాస్తులు, ఇతర సమస్యలపై 2 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ఈ సందర్భంగా ఆయా శాఖల జిల్లా అధికారులు సంబంధిత మండల అధికారులతో చర్చించి వారి పరిధిలోని దరఖాస్తులు పరిష్కరించేలా తగు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. భూ సమస్యలపై వచ్చిన దరఖాస్తులను పరిశీలించారు. పలు గ్రామాల ప్రజలు ఇచ్చిన భూ సమస్యలపై వచ్చిన ఫిర్యాదులను పరిశీలించి ఆయా మండలాల తహసిల్దార్‌లతో మాట్లాడి సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. సమావేశంలో ఆర్డీఓ రాములు, ఏఓ యాదగిరి, సూపరింటెండెంట్ రాజు, మదన్‌మోహన్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



ఫిర్యాదులు స్వీకరిస్తున్న అదనపు కలెక్టర్

## మండలస్థాయి సీఎం కప్పు 2023 ఆటపోటీలను ప్రారంభించిన ఎంపిపి కమలేశ్వర్‌రావు




ఆటపోటీలను ప్రారంభిస్తున్న దృశ్యం




క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఎంపిపి

**వీపనగండ్ల,మే 15 ప్రభాతవార్త :** మండల కేంద్రంలో సోమవారం సీఎం కప్ 2023ని ఎంపిపి కమలేశ్వర్‌రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ మే 16,17 తేదీలలో చీఫ్ మినిస్టర్ కప్ 2023 ఆటల పోటీలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరిగిందని ఎంపిపి కమలేశ్వర్‌రావు అన్నారు. అథ్లెటిక్స్, కబడ్డి, ఖోఖో, వాలీబాల్, ఫుట్‌బాల్, క్రీడలకు మహిళలు, పురుషులు 15 సంవత్సరాల నుండి 36 సంవత్సరాల వయస్సు గల ఉన్నవారు అర్హులేనని వారన్నారు. అందరు క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపిపి అన్నారు. ఎస్సై రామన్‌గౌడ్ మాట్లాడుతూ యువతీ, యువకులు ఆటలలో ఎక్కువ మంది పాల్గొనాలని, ఆరోగ్యాన్ని కూడా చాలా మంచిదని అన్నారు. ఈ ఆట పోటీలను ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో జరుగుతున్నాయని వారన్నారు. స్థానిక ఎంపిటిసి భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ ఈ క్రీడలను స్నేహపూర్వకమైన వాతావరణంలో నిర్వహించుకోవాలని క్రీడాకారులు అందరు స్నేహపూర్వకంగా నిర్ణయాలు తీసుకుని గెలుపోటములు సమానంగా స్వీకరించాలని అన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఓ కథలప్ప, సర్పంచ్ నరసింహారెడ్డి, ఎంపిటిసి భాస్కర్‌రెడ్డి, స్థానిక ఎస్సై రామన్‌గౌడ్, బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్‌రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సత్యనారాయణగౌడ్, సింగిల్‌విండో ఛైర్మన్ రామన్‌గౌడ్, మార్కెట్ డైరెక్టర్ సాయిబాబా, రవిందర్‌రెడ్డి, సిఆర్పీ వెంకటేష్, పంచాయతీ కార్యదర్శి నరేష్‌గౌడ్, పీఈటీ షబ్బీర్ పాల్గొన్నారు.

## కేసులు ఎప్పటికప్పుడే ఆన్‌లైన్ చేయాలి..

- మహబూబ్‌నగర్ ఎస్పీ నరసింహ
- రాజాపూర్ స్టేషన్ ఆకస్మికంగా తనిఖీ
- రోడ్డు ప్రమాదాలు సంభవించే ప్రదేశాలపై ఆరా

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, మే 15,ప్రభాతవార్త :** కేసులను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్ చేయాలని, కోర్టులో ఏమైనా సీసీ నెంబర్స్ పెండింగ్‌లో ఉంటే త్వరగా తెప్పించుకోవాలని ఎస్పీ నరసింహ తెలిపారు. సోమవారం సాయంత్రం రాజాపూర్ పోలీస్ స్టేషన్‌ను ఎస్పీ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్‌లో పలు రికార్డులను పరిశీలించారు. కేసులను ఆన్‌లైన్‌లో ఎలా పొందుపరుస్తున్నారో ప్రత్యక్షంగా చూశారు. రోడ్డు ఆక్సిడెంట్లు జరిగే ప్రదేశాలను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో సీసీ కెమెరాలను, రికార్డింగ్ ఫుటేజీని పరిశీలించారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదా రుల పట్ల ఫ్రెండ్లీగా మెలగాలని, దరఖాస్తుదారుడికి న్యాయం జరుగుతుందనే భరోసా కల్పించాలన్నారు. ప్రజలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్ మోసాలు, బ్యాల వివాహాలపై అవగాహన కల్పించాలని సూచించారు. ఎస్పై వెంట జడ్చర్ల రూరల్ సీఐ జములప్ప, రాజాపూర్ ఎస్సై వెంకట్‌రెడ్డి ఉన్నారు.



స్టేషన్‌లో వివరాలు తెలుసుకుంటున్న ఎస్పీ నరసింహ

### ఇంటర్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్ష

## ఫీజు చెల్లించుటకు చివరి తేదీ నేడే

### బోర్డు అమనుమతి లేని కళాశాలల్లో ద్యార్థులు అడ్మిషన్ తీసుకోవద్దు

### జిల్లా ఇంటర్మీడియట్ అధికారి జాకీర్ హుస్సేన్

**వనపర్తిటౌన్,మే 15 ప్రభాతవార్త :** ఇంటర్మీడియట్ కళాశాలలో ప్రథమ సంవత్సరంలో అడ్మిషన్ పొందే విద్యార్థులు అడ్మిషన్ అయ్యేటప్పుడు ఆ కళాశాలకు ఇంటర్ బోర్డు అనుమతి ఉంటేనే అడ్మిషన్ తీసుకోవాలని, అనుమతి లేని జూనియర్ కళాశాలలో విద్యార్థులు అడ్మిసన్ పొందితే దానికి ఇంటర్ బోర్డు బాధ్యత వహించదని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి జాకీర్ హుస్సేన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు జిల్లాలోని ఏఏ కళాశాలలకు అనుమతి ఉందో టిఎస్‌బిఐఇ.సిజిజి.జిఓవి.ఇన్‌వెబ్‌సైట్‌లో తెలుసుకోవచ్చని తెలిపారు.



జిల్లా ఇంటర్మీడియట్ అధికారి జాకీర్ హుసేన్

## కల్వకుర్తి ఎస్ఐపై జాతీయ ఎస్సీ కమిషన్‌కు ఫిర్యాదు



**కల్వకుర్తి, మే 15 ప్రభాతవార్త:**సోషల్ మీడియా వాట్సాప్ స్టేటస్‌లో పోస్ట్ పెట్టాడని ఈ నెల 10న బీజేపీ సోషల్ మీడియా కన్వీనర్ లక్ష్మి నర్సింహ్మను కల్వకుర్తి పోలీస్‌స్టేషన్‌కు పిలిపించి కులం పేరుతో దుర్భషలాడుతూ దాడి చేసిన ఎస్ఐ రమేష్, కానిస్టేబుల్ హరికృష్ణలపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి చట్టపరంగా చర్యలు తీసుకోవాలని జాతీయ ఎస్సీ కమిషన్ వైస్ చైర్మన్ అరుణ్ హల్దర్‌కు బీజేపీ ఎస్సీ రాష్ట్ర కార్యదర్శి జలాల్ శివుడు ఆధ్వర్యంలో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. వినతి పత్రం అందజేసిన వారిలో బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి క్రాంతికిరణ్, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు నీరుకంటి రాఘవేందర్‌గౌడ్, మొగిలి దుర్గప్రసాద్, బాధితుడు బీజేపీ సోషల్ మీడియా కన్వీనర్ లక్ష్మి నరసింహ తదితరులు ఉన్నారు.

## టియుడబ్ల్యుజె (ఐజెయు) జిల్లా ఉపాధ్యక్షుడిగా ఏకగ్రీవం

**గద్వాల ప్రతినిధి,మే 15 ప్రభాతవార్త :** వార్త దినపత్రిక విలేఖరి పార్చర్ల జి. వెంకటేశ్వర్లుకు దళిత జర్నలిస్టుఫోరం రాష్ట్ర అధ్యక్షుడు కాశపోగు జాన్ సోమవారం శాలువా, పూలమాలతో ఘనంగా సన్మా నించారు. టియుడబ్ల్యుజె (ఐజెయు) యూనియన్‌లో ఏకగ్రీవంగా జిల్లా ఉపాధ్యక్షుడిగా ఎంపికైనందుకు ఘనంగా సన్మానించారు. కార్య క్రమంలో సీనియర్ జర్నలిస్టు ముకుందరావు, మెట్రో న్యూస్ విలేఖరి ఆరగిద్దచారి, ప్రైమ్ 9 న్యూస్ విలేఖరి బి. వెంకటేష్ పాల్గొన్నారు.



## ఐకెపి సెంటర్లకు తప్పని లారీల తిప్పలు




**మద్దూరు,మే 15 ప్రభాతవార్త :** ఉమ్మడి మద్దూరు మండలంలో వరి ధాన్యం కొనుగోలుకు ఏర్పాటు చేసిన ఐకెపి సెంటర్లకు లారీలు రాకపోవడంతో కొనుగోలు కేంద్రాలలో ధాన్యం బస్తాలు పేరుకుపోయాయని కోస్గి మార్కెట్ కమిటి ఛైర్మన్ వీరారెడ్డి, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షకు సోమవారం మండలంలోని ఖాజిపూర్‌లో జరిగిన వైద్య శిబిరానికి హాజరైన కలెక్టర్‌కు ఆయన సమస్యను వివరించారు. రోజువారిగా సేకరించిన ధాన్యాన్ని మిల్లర్లకు తరలించేందుకు ఏర్పాట్లు చేయాలని కలెక్టర్‌ను కోరారు. కొనుగోలు కేంద్రాలలో ఉన్న రైతుల సమస్యలు పరిష్కరించామని కోరారు.

## విద్యార్థినీ, విద్యార్థులకు అభినందనలు తెలిపిన జిల్లా అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్



**గద్వాల ప్రతినిధి,మే 15 ప్రభాతవార్త :** విద్యార్థినీ, విద్యార్థులకు జిల్లా అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్ అభినందనలు తెలిపారు. సోమవారం స్థానిక గద్వాల పట్టణంలో గల కాకతీయ ఉన్నత పాఠశాలలో ఈ విద్యా సంవత్సరం 2022,23లో 10వ తరగతి చదివి ఉన్నత ఫలితాలు సాధించిన వారిని గద్వాల జిల్లా అడిషనల్ కలెక్టర్ అభినందించారు. అందరిని అభినందిస్తూ పై చదువుల్లో ర్యాంకులు సాధించాలని, లక్ష్యంతో ముందుకు సాగాలని విద్యార్థినీ, విద్యార్థులకు మార్గదర్శనం చేశారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ శ్రీకాంత్, జోషి, రాముడు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## మోడీ హయాంలోనే విశ్వకర్మలకు గుర్తింపు



**మహబూబ్‌నగర్‌ప్రతినిధి, మే 15,ప్రభాతవార్త:**ప్రధానిమోడీ హ యాంలోనే విశ్వకర్మలకు గుర్తింపు వచ్చిందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు వీరబ్రహ్మాచారి అన్నారు.హైదరాబాద్‌లోని ఉప్పల్‌లో జరిగిన విశ్వకర్మ కౌశిక్ సమాన్ సభలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విశ్వకర్మలను గత ప్రభుత్వాలు పట్టించు కోలేదన్నారు. విశ్వకర్మలను గుర్తించిన ఏకైక నాయకుడు మోడీ అని కొనియాడారు.

# పనుల పూర్తిపై దృష్టి సారించాలి

- ప్రజలు మలేరియా, డెంగ్యూ వ్యాధుల బారిన పడకుండా అవగాహన కల్పించాలి
- ఈనెల 22 నుండి 24 వరకు జిల్లాస్థాయి సీఎం క్రీడా పోటీలకు సన్నద్ధం కావాలి
- మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ జి. రవినాయక్



సమావేశంలో మాట్లాడుతున్న మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ జి. రవినాయక్

**మహబూబ్‌నగర్ ప్రతినిధి,మే 15 ప్రభాతవార్త:** ప్రజలు డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధుల బారిన పడకుండా అవగాహన కల్పించాలని, దోమలు కుట్టకుండా చర్యలు తీసుకునేలా వారిని చైతన్యం చేయాలని జిల్లా కలెక్టర్ జి. రవి నాయక్ చెప్పారు. సోమవారం సమీకృత జిల్లా అధికారుల భవన సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా అధికారుల సమ్మిళిత సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రస్తుతం వేసవి కాలమైనప్పటికి అప్పుడప్పుడు వర్షాల కారణంగా కొన్నిచోట్ల నీరు నిల్వ ఉండడం వల్ల దోమలు పెరగడానికి ఆస్కారం ఉందని, అందువల్ల ఎప్పటికప్పుడు మురికి కాలువలను శుభ్రం చేయటం, మురుగు నీటిని బయటకు పంపించడం, లోతట్టు ప్రాంతాలలో నీరు నిల్వ ఉండకుండా గ్రావెల్ వంటివి వేయించాలని, అన్ని గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలలో పెద్ద ఎత్తున పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టి ప్రజలు వ్యాధుల బారిన పడకుండా చూడాలని అన్నారు. ఆయా పథకాల కింద జిల్లాలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను ప్రత్యేకించి నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఆరోగ్య ఉప కేంద్రాలకు టెండర్ల పని పూర్తి చేయాలని మహబూబ్‌నగర్ పట్టణంలో చేపట్టిన వెజ్, నాన్ వెజ్ మార్కెట్, మిని ట్యాంక్‌బండ్ పనులు, కళాభారతి, క్రిస్టియన్‌భవన్, హజ్‌హౌస్ వంటివి పూర్తి చేయాలన్నారు. వర్షం వచ్చిన తర్వాత పనులు చేపట్టడం సాధ్యం కాదని, అందువల్ల మిని ట్యాంక్ బండ్ పనులను రివిట్‌మెంట్ పనులు 15 రోజుల్లో పూర్తి చేయాలన్నారు. కళాభారతి, వెజ్, నాన్‌వెజ్ మార్కెట్ల పనులు నెలాఖరులోపు పూర్తి కావాలని అన్నారు. ధాన్యం కొనుగోలులో భాగంగా ప్రస్తుతం మార్కెట్లోకి వచ్చి ధాన్యం మొత్తాన్ని కొనుగోలు చేయాలని, సీఎంఆర్‌కు సంబంధించి మిల్లులు రోజు మిల్లింగ్ చేసే విధంగా తనిఖీ చేయాలని పౌర సరఫరాల అధికారులను ఆదేశించారు. మన ఊరు మనబడి కింద చేపట్టిన పాఠశాల పనులపై వచ్చే శుక్రవారం ఇంజనీరింగ్ అధికారులు, విద్యాశాఖ అధికారులతో సమీక్ష నిర్వహించనున్నామని, ఎంఈఓలందరు వారి పరిధిలోని పాఠశాలల్లో చేపట్టిన ఎంఓఎంబి పనులను పర్యవేక్షించి నివేదిక సమర్పించాలని ఆదేశించారు. ఆయిల్‌పామ్ తోటల పెంపకంలో భాగంగా వచ్చే సంవత్సరం జిల్లాలో నిర్దేశించిన 3 వేల ఎకరాల లక్ష్యాన్ని సాధించేందుకు రైతుల గుర్తింపు మొక్కలకు సంబంధించిన సామాగ్రి పంపిణీ వంటి వాటిపై దృష్టి సారించాలని హార్టికల్చర్ అధికారులను ఆదేశించారు. ఈ నెల 17న ఉదయం నుండి సాయంత్రం వరకు జిల్లా కలెక్టర్ కార్యాలయం సముదాయంలో ఫుడ్ ప్రాసెసింగ్ మిషనరీ ప్రదర్శన ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఈప్రదర్శనను సద్వినియోగం చేసుకునేలా చూడాలని ఆదేశించారు. ఈ నెల 17 నుండి 23 వరకు ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాన్ని చేపట్టాలన్నారు. ఈ విషయంపై పంచాయతీ కార్యదర్శులు, ఎంపిడిఓలు ,ఎంపిఓలు, ఎపిఓలు, మండల ప్రత్యేక అధికారులకు విడియో కాన్ఫరెన్స్ నిర్వహించనున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. చీఫ్‌మినిస్టర్స్ క్రీడా పోటీలలో భాగంగా ఈనెల 22 నుండి 24 వరకు జిల్లా స్థాయిలో నిర్వహించే పోటీలకు ముందస్తు ప్రణాళిక రూపొందించాలన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఈనెల 16న నిర్వహించనున్న జాతీయ డెంగ్యూ దినోత్సవాన్ని పురస్కరించుకుని కరపత్రాన్ని విడుదల చేయగా, అదేవిధంగా డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు సోకకుండా రూపొందించిన కరపత్రాలను విడుదల చేశారు. కార్యక్రమంలో జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డా. కృష్ణతో పాటు, జిల్లా అధికారులు తదితరులు హాజరయ్యారు.

## తుమ్మిళ్ల లిఫ్ట్ పరిస్థితి ఏంటి?



సర్పంచ్ శేషన్‌గౌడ్

**ఉండవల్లి,మే 15 ప్రభాతవార్త:** జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ తాలూకాలో చివరి ఆయకట్టుకు నీళ్లు పారిస్తామని చాలా ప్రెస్టేజ్‌గా ప్రభుత్వము లిఫ్ట్‌ను నిర్మించింది. లిఫ్ట్ ఉన్నమాట నిజమే కాని ఏనాడు సరైన విధంగా పంటకు చివరి వరకు నీరు అందించలేని పరిస్థితి. రెండు మోటార్లు ఉన్నప్పటికి రిపేర్ల కారణంగా ఒక మోటార్ ఆడి, ఒక మోటార్ ఆడలేదని సాకు చెప్పడం,లేదా మోటార్లకు నీళ్లందకనా, మోటార్లాడి నీరం దిన కాల్వ సరిగ్గా లేకపోవడం, కాలువలో సిల్టు పేరుకుపోవడం, సిల్టు తీయ లేకపోవడం,వాగులకు ఉన్నటువంటి రంధ్రాలు మూయించలేకపోవడం, ఆయకట్టుకు మోటార్ల ద్వారా అనేక పైపులు వేసి సాగు చేస్తున్నటువంటి అక్రమ నీటి చోద్యాన్ని అరికట్టలేకపోవడం, చెప్పుకుంటూ పోతే ప్రభుత్వానికి దిశా నిర్దేశం లేక నిర్లక్ష్య ధోరణి ఎక్కువ కనపడుతుంది.ఇది అలంపూర్ రైతుల పాలిట శాపంగా మారింది. కృష్ణానది, తుంగభద్రనదికి 15 కి.మీ. దూరంలో ఉన్నటువంటి అలంపూర్, ఉండవల్లి, మానవపాడు మండలంలోని పల్లెలకు సాగునీరు తెలంగాణ వచ్చినాక కూడా పక్కఏ నీళ్లు ఉన్నా సాగుకు నీరు అందించలేని పరిస్థితి. తుమ్మిళ్ల లిఫ్ట్ ద్వారానైనా నీరంది పంటలు పండుతాయని, జీవితాల బాగుపడతాయని రైతులు ఆశించారు. ప్రభుత్వం నిర్లక్ష్యంతో పంటలకు నీరందక చాలామంది రైతులు నష్టపోతు న్నారు. తుమ్మిళ్ల లిఫ్ట్ ద్వారా నీటిని ఒడిసిపట్టుటకై మల్లమ్మ కుంట రిజర్వా యర్ నిర్మాణం చేపట్టవలసి ఉంది. ప్రభుత్వం ఏర్పడి ఇప్పటికే 9 సంవత్స రాలు పూర్తి కావస్తున్నా లిఫ్ట్ పేరుతో ఓట్లు దండుకుని నీరందించకపోగా మల్లమ్మకుంట రిజర్వాయర్ నిర్మాణం చేపట్టకపోవడం, కాలువ నీరు పూర్తిగా పారించడానికి కాలువ రీ డిజైన్ చేయకపోవడం వలన రైతుల జీవితాలతో ఆడుకుంటున్నారు. ఇకనైనా ముందస్తు ప్రణాళికతో రైతులకు నీరందిచాలనే ఆలోచనతో కాలువ రిపేర్లు చేపట్టి, సిల్టు లేకుండా ఉంచి ఈసారైనా కాల్వకు సరైన టైంలో ప్రభుత్వం నీరందిస్తామని ఆశిద్దాం. ఎందుకంటే మిర్చి ధర అమౌంట్ పెరగడంతో ఆయకట్టు కింద వందల ఎకరాలు రైతులు కౌలు, సొంత రైతులు మిర్చి పంట వేసుకోవడానికి మోటార్ల ద్వారా నీటిని పారిం చుకోవడానికి రైతులు సిద్దంగా ఉన్నారు. ఈ విషయమై ప్రభుత్వానికి ఎలాం టి ప్రణాళిక లేదు.ఆర్డీఎస్ అధికారులకు తెలిసినా వారు ఏం చేయలేని పరిస్థితి.ఈ విషయమై అధికారులు ప్రభుత్వానికి తెలియపరిచి నీరందించడా నికి కృషి చేయాలని, రైతుకు నీటి అవసరాలు ఉన్నప్పుడు సరైన సమయా నికి నీరందించాలని అలాంటి ప్రణాళికతో ప్రభుత్వం సిద్దంగా ఉండాల న్నారు.నీళ్లపై రాజకీయ నాయకులు మాటలు చెప్పి ఓట్లు దండుకోవాలని చూస్తున్నారని అలాంటి వారికి ప్రజలు బుద్ధి చెప్తారని మరువకండి.ఈ సారైనా ప్రభుత్వం గట్టి చర్యలు చేపట్టి వారికి ఆయకట్టు వరకు నీళ్లు పారించేవిధంగా చర్యలు చేపట్టాలని రైతుల తరపున సర్పంచ్‌గా ప్రభుత్వా న్ని డిమాండ్ చేస్తున్నారు.

## మండల స్థాయి సీఎం కప్ క్రీడా పోటీలను ప్రారంభించిన ఎంపిపి



మండలస్థాయి సీఎం కప్ క్రీడా పోటీలు ప్రారంభిస్తున్న ఎంపిపి

**కెటిదొడ్డి,మే 15 ప్రభాతవార్త:** మండల పరిధిలోని పాతపాళెం గ్రామంలో నిర్వహించిన తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ క్షేత్రస్థాయిలో క్రీడాకారులు ప్రతిభను వెలికి తీయడానికి రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సీఎం కప్ క్రీడా పోటీల కార్యక్రమాన్ని పురస్కరించుకుని సోమవారం మండలస్థాయి క్రీడాపోటీలను ఎంపిపి మనోహరమ్మ ప్రారంభించారు.ఈసందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగానికి పెద్దపీట వేసిందని అదే విధంగా క్రీడా రంగాన్ని కూడా ప్రోత్సహిస్తున్నందుకు సీఎం కెసిఆర్‌కు ధన్యవాదాలు తెలిపారు. అవకాశాన్ని మండల పరిధిలోని అన్ని గ్రామాల క్రీడాకారులందరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే వైస్ ఎంపిపి రామకృష్ణనాయుడు మాట్లాడుతూ మట్టిలో మాణిక్యాలను వెలికతీసినట్లు క్రీడాకారుల ప్రతిభను గుర్తించేందుకు ఈ కార్యక్రమాన్ని తెలంగాణ ప్రభుత్వం చేపట్టిందని అన్నారు. కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి మహ్మద్ ఆజార్‌మొహిద్దిన్, తహసిల్దార్ సుందర్‌రాజు, మండల విద్యాధికారి సురేష్, మండల పంచాయతీ అధికారి అబ్దుల్ సయ్యద్‌ఖాన్, గ్రామ సర్పంచ్ సూర్యప్రకాష్,సింగిల్‌విండో డైరెక్టర్ వెంకట్‌రెడ్డి, విద్యాకమిటి ఛైర్మన్ భాష, బిఆర్ఎస్ పార్టీ చక్రధర్‌రావు, శ్రీనివాస్‌గౌడ్, జనార్ధన్, అమ్రేష్, నాయకులు పీఈటిలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఇంటర్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్ష ఫీజు చెల్లించుటకు చివరి తేదీ నేడే

- బోర్డు అమనుమతి లేని కళాశాలల్లో విద్యార్థులు అడ్మిషన్ తీసుకోవద్దు
- జిల్లా ఇంటర్మీడియట్ అధికారి జాకీర్ హుస్సేన్



**వనపర్తిటౌన్,మే 15 ప్రభాతవార్త:** ఇంటర్మీడియట్ కళాశాలలో ప్రథమ సంవత్సరంలో అడ్మిషన్ పొందే విద్యార్థులు అడ్మిషన్ అయ్యేటప్పుడు ఆ కళాశాలకు ఇంటర్ బోర్డు అనుమతి ఉంటేనే అడ్మిషన్ తీసుకోవాలని, అనుమతి లేని జూనియర్ కళాశాలలో విద్యార్థులు అడ్మిసన్ పొందితే దానికి ఇంటర్ బోర్డు బాధ్యత వహించదని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి జాకీర్ హుస్సేన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు జిల్లాలోని ఏఏ కళాశాలలకు అనుమతి ఉందో టిఎస్‌బిఐఇ.సిజిజి.జిఓవి.ఇన్‌వెబ్‌సైట్‌లో తెలుసుకోవచ్చని తెలిపారు.

# సృష్టికి మూలం అమ్మ

- ఘనంగా పాదపూజా కార్యక్రమం



అమ్మపాద పూజ నిర్వహిస్తున్న దృశ్యం

**వెల్దండ, మే 15 ప్రభాతవార్త:** సృష్టికి మూలంఅమ్మ అని, అమ్మకు ఎలాంటి బాధ కలిగించకుండా అమ్మను కంటికి రెప్పలా కాపాడుకుంటూ అమ్మ ఆశీర్వచనాలు పొందాలని శృతీలయ కల్చరర్ అకాడమీ చైర్మన్ దార్ల చిత్త రంజన్‌దాస్ అన్నారు. వెల్దండ మండల కేంద్రంలో తక్షశిల పాఠశాలలో శృతీలయ కల్చరర్ అకాడమీ ఆధ్వర్యంలో వేసవి శిక్షణ శిబిరంలో భాగంగా అమ్మపాద పూజా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వందేమాతరం ఫౌండేషన్ వ్యవస్థాపకులు రవీందర్‌రావు, శృతీలయ కల్చరర్ అకాడమీ డైరెక్టర్ దార్ల చిత్తరంజన్, ఆచార్య రమేష్‌గురూజీ, సంఘ సేవకులు పాపిశెట్టి రాములు ముఖ్య అతిథులుగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా చిత్తరంజన్ మాట్లాడుతూ విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికి తీయడానికి చదువుతో పాటు సంస్కారం, నైతిక విలువలు నేర్పించాలని, గత 20 రోజుల నుంచి వేసవి శిక్షణ శిబిరాలను ఏర్పాటు చేసి 1150 మంది విద్యార్థులకు శిక్షణ అందించామని, సోమవారం అమ్మపాద పూజా కార్యక్రమం నిర్వహించి అమ్మ ఆశీర్వచనాలు పొందారు. కార్యక్రమంలో సలహాదారులు శంకర్, పూరి రమేష్, వజ్రలింగం,సంతోష్, శ్రీరామ్, మధు, జ్యోతి, సుజాత, వందన, మానసతో పాటు తదితరులు ఉన్నారు.

## భూమి సారవంతానికి జీలుగ మేలు చేస్తుంది

- విండో ఛైర్మన్ మధుసూదన్‌రెడ్డి



జీలుగ విత్తనాలు అందజేస్తున్న దృశ్యం

**అయిజ,మే 15 ప్రభాతవార్త:** రైతులు వరిపంట సాగుకన్నా ముందే మడులల్లో జీలుగ విత్తనాలను చల్లి పెరిగిన పంటను దమ్ములో తొక్కేస్తే భూమి సారవంతం అవడమే కాక ఓ దఫా ఫర్టిలైజర్ వినియోగం తగ్గిపోతుందని అయిజ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు పోతుల మధుసూదన్‌రెడ్డి అన్నారు.సోమవారం స్థానిక సింగిల్‌విండో కార్యాలయం ఆవరణలో జీలుగ విత్తనాల విక్రయాన్ని ఆయన ప్రారంభించారు. 30 కేజీల జీలుగ విత్తనాలు పూర్తిధర 2407:50 ఉండగా 65 శాతం సబ్సిడి అనగా 1564:80 రూపాయలు పోగా, రైతు 842.70 రూపా యలు చెల్లించాలన్నారు. జీలుగ విత్తనాలు కావాల్సి రైతులు ఆయా గ్రామాలలోని వ్యవసాయ విస్తరణ అధికారులతో టోకెన్ జారీ చేయించు కోవాలని రైతు చెల్లించాల్సి న రూ. 842:79 సింగిల్ విండో కార్యాలయం లో చెల్లించి30 కేజీల జీలుగ బస్తా పొందాలన్నారు. తమవెంట ఆధాం్‌కార్డు,పట్టాదారు పాస్ పుస్తకం జిరాక్స్‌లను తప్పనిసరిగా తీసుకురావాలని ఆయన కోరారు. కార్యక్రమంలో తూముకుంట కృష్ణారెడ్డి,సీఈఓ మల్లేష్, సిబ్బంది శ్రీనివాస్,భక్త ప్రహ్లాద,భాస్కర్,ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## మతోన్మాద ఫాసిజానికి వ్యతిరేకంగా ప్రగతిశీల శక్తులు పోరాడాలి



మాట్లాడుతున్న పిడిఎస్‌యు నాయకులు

**నారాయణపేట ప్రతినిధి,మే15 ప్రభాతవార్త:** దేశంలో మతోన్మాద ఫాసిజం పెచ్చరిల్లిపోతుందని మెజార్టీ వర్గాల వాళ్లు మైనార్టీ వర్గాలపై దాడిచేసి అణిచివేతకు గురి చేస్తున్నారని దీనికి వ్యతిరేకంగా ప్రగతిశీల శక్తులు ఏకమై పోరాడాలని జిల్లాలో పిడిఎస్‌యు వ్యవస్థాపకుల్లో ఒకరైన ఎం. హన్మేష్ పిలుపునిచ్చారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా పిడిఎస్‌యు పూర్వ విద్యార్థుల సమ్మేళనం నారాయణపేట జిల్లా మెట్రో ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు. ఈ సమ్మేళనానికి అధ్యక్ష వర్గంగా కాళేశ్వర్,దేవేందర్, జిత్రం వెంకటేష్, అంబదాస్, సల్మాన్‌లు ఉండగా జిల్లాలో పిడిఎస్‌యు వ్యవస్థాపకుల్లో ఎం.హన్మష్, బి. రాము, సిహెచ్ రాంచందర్, ఖలీల్‌లు మాట్లాడారు. వక్తలు మాట్లాడుతూ 1988 నుండి 2023 వరకు పిడిఎస్‌యు విద్యార్థి సంఘంలో పని చేసిన అందరు ఈ సమావేశానికి రావడం చాలా ఆనందకరంగా ఉందని అన్నారు. 1988లో పిడిఎస్‌యు జిల్లాలో ప్రారంభించే సమయంలోభూస్వామ్య పెత్తందారి భావజాలాలకు వ్యతిరేకంగా గ్రామాలలో తీవ్రమైన ఘర్షణలు పడ్డారని అన్నారు. నాడు పోలీస్ నిర్బంధం దుర్భేద్యంగా ఉందని అన్నారు.మతోన్మాదం మూకుమ్మడి దాడులు కూడా అదేస్థాయిలో కొనసాగేవని అన్నారు. పిడిఎస్‌యు ఈ జిల్లాలో అనేక ఉద్యమాలు నిర్వహించిందని అన్నారు. పేద విద్యార్థులకోసం స్కాలర్‌షిప్‌లు,మెస్ చార్జీలు, కాస్మొటిక్ చార్జీలుపెంచాలని పోరా టం చేస్తూనే ఈ వ్యవస్థ మారడానికి మార్గనిర్దేశం చేసింది పిడిఎస్‌యు అన్నారు. పిడిఎస్‌యు దేశభక్తి గల విద్యార్థుల్ని తయారు చేసిందని అందుకు గర్వపడుతున్నామని అన్నారు. కార్యక్రమంలో కాశినాథ్, ఎస్.కిరణ్, బి.నరసింహ,సాయికుమార్, జయలక్ష్మి, విజయ, సౌజన్యలక్ష్మి, ఎదురింటి నరసింహ, నారాయణ, భగవంతు, భాస్కర్, భీమేష్ పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం!

- మండల వ్యవసాయ అధికారి శంకర్‌లాల్, ఎస్సై నరేష్‌కుమార్



పెసిసైడ్స్ అండ్ సీడ్స్ షాపులలో తనిఖీలు నిర్వహిస్తున్న వ్యవసాయ అధికారి, ఎస్సై

**అయిజ,మే 15 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వ్యవసాయ అధికారి గోవిందు నాయక్, జిల్లా ఎస్పీ సృజనల సూచనల మేరకు సోమవారం మండల వ్యవసాయ అధికారి శంకర్‌లాల్, ఎస్సై నరేష్ కుమార్‌ల ఆధ్వర్యంలో అయిజ పట్టణంలోని పెస్టిసైడ్స్ అండ్ సీడ్స్ షాపులు, జిన్నింగ్ మిల్లులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు పలు కంపెనీల విత్తన ప్యాకెట్లను పురుగు మందులను పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ వానాకాలం సమీపిస్తుండడంతో రైతులకు నకిలీ విత్తనాలను అంటగడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రభుత్వం నుండి గుర్తింపు పొందిన కంపెనీల విత్తనాలను రైతులకు విక్రయించాలని చెప్పారు. కాలం చెల్లిన విత్తనాలు, పురుగు మందులను రైతులకు అంటగడితే అటువంటి షాపులపై చర్యలు తీసుకుని వారి లైసెన్స్ రద్దుచేసి షాపును సీజ్ చేస్తామని హెచ్చరించారు.

## తోటల పెంపక అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోండి

**వీపనగండ్ల,మే 15 ప్రభాతవార్త:** వీపనగండ్ల గ్రామ సర్పంచ్ వంగూరు నరసింహారెడ్డి ఒక ప్రకటనలో రైతులు, తోటల పెంపకంలో రైతులు ఎవరికైనా ఇష్టం ఉన్నచో ఈనెల 17వ తేదీన దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. 2023,24సంవత్సరానికి సంబంధించి ఎన్ఆర్ఈజిఎస్ టిఎస్ హార్టికల్చర్‌లో భాగంగా మామిడి, పామాయిల్, మునగ తోటలు పెంచుకోవడానికి రైతులు గ్రామ పంచాయతీ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని వారు ఈసందర్భంగా తెలిపారు. దరఖాస్తు ఇవ్వడానికి ఎలాంటి సర్టిఫికెట్స్ ఇవ్వాలో వారు ఈ సందర్భంగా తెలిపారు. భార్య,భర్తకు 5 ఎకరాల కన్నా ఎక్కువగా భూమి ఉండకూడదు, నీటివసతి బావిలేదా బోరుబావి ఖచ్చితంగా ఉండాలి, దరఖాస్తు ఫారం, జాబ్‌కార్డు, ఆధార్ కార్డు, ఆర్ఓఆర్, 1బి లేటెస్ట్‌ది, రైతు పట్టాపాస్ బుక్ జిరాక్స్, బ్యాంకు అకౌంట్ జిరాక్స్, పాస్‌పోర్టు ఫోటో, వీటన్నింటిని గ్రామ పంచాయతీలో ఈనెల 17 వరకు ఇవ్వాలని వారన్నారు.

## నేడే మండల సర్వసభ్య సమావేశం

**వెల్దండ,మే15 ప్రభాతవార్త:** ఎంపీడీఓ కార్యాలయ సమావేశ మందిరంలో ఉదయం 11 గంటలకు మండల సర్వసభ్య సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ఎంపీడీఓ శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంపీపీ జైపాల్‌నాయక్ అధ్యక్షతన నిర్వహించే సమావేశానికి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, ఎంపీ పోతుగంటి రాములు, ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డిలు హాజరవుతున్నారని తెలిపారు. సమావేశానికి అన్ని శాఖల అధికారులు తమ తమ నివేధికలతో హాజరు కావాలని, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు విధిగా హాజరు కావాలన్నారు.

## ట్రాక్టర్, ఆటోల యజమానులు నిబంధనలు పాటించాలి : ఎస్ఐ



ఎస్ఐ శ్రీనివాస్

**వెల్దండ, మే15 ప్రభాతవార్త:** అన్ని గ్రామాల ట్రాక్టర్లు, ఆటోలు, అగ్రి కల్చర్, కమర్షియల్ వాహన యజమానులు రోడ్డు నియమ నిబంధనలు తప్పకుండా పాటించాలని ఎస్ఐ శ్రీనివాస్ అన్నారు.స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్ఐ శ్రీనివాస్ మాట్లాడుతూ ట్రాక్టర్ల, ఆటోల యజమానులు రాత్రివేళల్లో వెనుక ముందు నుంచి వచ్చే వాహనాలకు కనిపించే విధంగా రేడియం స్టిక్కర్లు అతికించాలని, ప్రతి వాహనానికి నెంబరు ప్లేటు తప్పకుండా ఉండాలని, మైనర్లు వాహనాలు నడిపిస్తే చట్టరీత్య చర్యలు తప్పవన్నారు.ద్విచక్రవాహనదారులు హెల్మెంట్ ధరించాలని, ట్రాక్టర్ యజమానులు ట్రాక్టర్ వెనుక భాగం, ముందుభాగంలో రేడియం స్టిక్కర్లు అతికించాలన్నారు. ప్రతి వాహన దారుడునియమ నిబంధనలు తప్పకుండా పాటించాలని, నియమ నిబంధ నలు పాటించకపోతే చర్యలు తీసుకుంటామన్నారు.

## విధుల్లో చేరిన జూనియర్ పంచాయతీ కార్యదర్శులు



విధుల్లో చేరిన పంచాయతీ కార్యదర్శులు

**వెల్దండ, మే 15 ప్రభాతవార్త:** జూనియర్ పంచాయతీ కార్యదర్శులు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను క్రమబద్ధికరించాలని కోరుతూ గత 16 రోజులుగా సమ్మె చేపట్టారు. మండల పరిధిలో 32 గ్రామ పంచాయతీలకు ఒక్కరు విధుల్లో చేరుగా మరో 26 మంది పంచాయతీ కార్యదర్శులు ఎంపీడీఓ శ్రీనివాస్ సమక్షంలో విధుల్లో చేరారు.

## రైతుకు అండగా నిలిచిన మాజీ సర్పంచ్



రైతుకు ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం

**వెల్దండ, మే 15 ప్రభాతవార్త:** వెల్దండ మండల పరిధిలోని రాచూర్ గ్రామంలో గత వారం రోజుల క్రితం పిడుగు పాటుకు గురై చెట్ల వెంకటయ్యకు చెందిన పాడి ఆవు మృతి చెందినది. రైతుకు జీవనోపాధి కల్పించే పాడి ఆవు మృతి చెందడంతో కుప్పగండ్ల గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ శేఖర్ అండగా నిలిచి రూ.5వేల ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో రమేష్‌ముదిరాజ్, గణేష్, ముదిరాజ్, వెంకట్రావు, శ్రీనివాస్, సురేష్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## శివాజీ విగ్రహ ప్రతిష్టాపనకు భూమిపూజ



**దేవరకద్ర,మే 15 ప్రభాతవార్త:** గోపన్‌పల్లి గ్రామంలో సోమవారం ఛత్రపతి శివాజీ విగ్రహ ప్రతిష్టాపన కొరకు గ్రామస్తులు భూమి పూజ నిర్వ హించారు. గోపన్‌పల్లిలో గ్రామస్తులందరు సమిష్టిగా శివాజీ విగ్రహ ప్రతి ష్టాపన చేయాలని నిర్ణయించారు.అందులో భాగంగానే ఈభూమిపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.గ్రామంలో శివాజీ విగ్రహ ప్రతిష్టాపనకు ప్రతిఒక్కరు తమ వంతు సహాయ సహకారాలు అందించాలని ఛత్రపతి శివాజీ సంఘం సభ్యులు కోరారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు

**మక్తల్,మే 15 ప్రభాతవార్త:** జాతీయ రహదారి 167 పై రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకుంటున్నట్లు సిఐ సీతయ్య తెలిపారు. సోమవారం ఉదయం కృష్ణమండలం గుడెబల్లూరు జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదాల నివారణకు రంబుల్ స్ట్రిప్స్, స్పీడ్ బ్రేకర్స్ దగ్గర వైట్ పెయింట్ వేయించి వాహనదారులకు స్పష్టంగా కనిపించే విధంగా చేయడం జరిగిందని సిఐ సీతయ్య తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణకు వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, వాహనాలు నడిపే సమయంలో రహదరిపై సైన్‌బోర్డ్స్ గమనిస్తూ వాహనాలు నడపాలని మితిమీరిన వేగంతో వాహనాలు నడపరాదని తెలిపారు. వాహనదారులు సీట్ బెల్టు, హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని తెలిపారు.

## రెండు జింకులు మృతి

**మక్తల్,మే 15 ప్రభాతవార్త:** ఖానాపూర్ గ్రామ శివారులో బి. నరెందర్ అనే రైతుపొలంలో రెండుకృష్ణజింకలు పొట్లాడుకుని చేనుకు వేసిన కంచలో చుట్టుకుని చనిపోయాయని ఫారెస్టు అధికారికి రైతులు సమా చారం అందించారు. అక్కడికి వచ్చిన అధికారి రైతు సమాచారం మేరకు అక్కడికి వెళ్లి పంచనామా పోస్టుమార్టం నిర్వహించి,తర్వాత దహనంచేశారు. ఉన్నతాధికారులకురిపోర్టు చేసినట్లుఫారెస్టుఅధికారి ఒక ప్రకటనలో తెలిపారు.

## నిరుద్యోగులను మోసం చేశారు : కుతుబ్

**అమరచింత,మే 15 ప్రభాతవార్త:** ప్రధాని నరెంద్రమోడీ ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని ఓట్లు వేయించుకుని గెలిచాక అమలు చేయకుండా నిరుద్యోగులను మోసం చేశారని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎండి కుతుబ్ విమర్శించారు. అమరచింత మండల కొంకలోనిపల్లిలో సిపిఐ పాదయాత్ర కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. హామీ అమలు చేసి ఉంటే మోడీ అధికారంలోకి వచ్చిన 9 ఏళ్లలో 19 కోట్ల మంది నిరుద్యోగులకు ఉద్యోగాలు వచ్చేవన్నారు.కర్షకులు, కార్మికులు, నిరుద్యోగులు రైతుల వ్యతిరేక ప్రభుత్వం అన్నారు. ప్రజా సమస్యలు హామీల నుంచి ప్రజల దృష్టి మరల్చేందుకు దేశంలో మతతత్వాన్ని రెచ్చగొడుతున్నారని ప్రజలు గ్రహించాలన్నారు.కర్ణాటక ప్రజలు ఈ మోసాన్ని అర్థం చేసుకుని ఎన్నికల్లో ఓడించారన్నారు. తెలంగాణలోనూ బిజెపి అధికారంలోకి రాకుండా ప్రజలు అడ్డుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ వెంకటేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు మల్లేష్, నాయకులు అంజన్న, కిష్టయ్య, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## సిఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం

**-మార్కెట్ కమిటీ చైర్మన్ ఉప్పరి మహేందర్**



తాండూర్ ఎమ్మెల్యే పైలట్ రోహిత్‌రెడ్డి చేతుల మీదగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందుకుంటున్న కోట్‌పల్లి వాసులు

**కోట్‌పల్లి, మే 14 ప్రభాతవార్త :**
సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరంలాంటిదని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉప్పరి మహేందర్ అన్నారు. సోమవారం నాడు తాండూర్ శాసనసభ్యులు పైలట్ రోహిత్ రెడ్డి గారి చేతుల మీదుగా కోట్‌పల్లి మండలానికి చెందిన సంజుకుమార్ కు రూ,24000,మరియు లింగంపల్లి గ్రామానికి చెందిన శ్రీనివాస్‌లకు రూ,100000,రూపాయల చెక్కులు తాండూర్ క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు అందజేయడం జరిగిందన్నారు.ఈసందర్భంగా అయన మాట్లాడుతూ. పేద ప్రజలు అనారోగ్యం కారణంగా ప్రైవేటు ఆసుపత్రుల్లో ఖర్చు చేసిన డబ్బులు తిరిగి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఇచ్చి వారికి ఆర్థికంగా చేయూత ఇవ్వడం జరుగుతుందన్నారు, తెలంగాణ ప్రభుత్వం పేదల ప్రభుత్వం అని పేదల కోసం మన ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టిన ఘనత ఒక కేసీఆర్‌కే దక్కుతుందన్నారు, ఈ కార్యక్రమంలో కోట్‌పల్లి బిఆర్ఎస్ అధ్యక్షులు శ్రీనివాస్ గుప్తా, లింగంపల్లి బిఆర్ఎస్ అధ్యక్షులు అనంతరెడ్డి, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు మల్లారెడ్డి ట్రస్టు సాయం



మృతుల కుటుంబాలకు ఆర్థికసాయం అందజేసు_న్న ప్రజాప్రతినిధులు, నాయకులు

**ఘట్‌కేసర్, మే 15, ప్రభాతవార్త:**
ఘట్‌కేసర్ మండలం చౌదరిగూడలో ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన ఇద్దరి కుటుంబాలకు మంత్రి మల్లారెడ్డి ఆర్థికసాయం చేశారు. చౌదరిగూడకు చెందిన దోటి నరసమ్మ, వెంకటాద్రిటౌన్‌షిప్‌పేజ్-1కు చెందిన అప్పారావులు మృతిచెందగా మల్లారెడ్డి సేవా ట్రస్టు ద్వారా వారి కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేశారు. ఒక్కో కుటుంబానికి రూ.5,000లు చొప్పున పదివేల రుపాయలను ఇరువురి కుటుంబాలను పరామర్శించి అందజేశారు. ఈకార్యక్రమంలో ఎంపిటిసి నిరుడి రామారావు, ఉపసర్పంచ్ కుర్ర మహేందర్‌గౌడ్, మాజీ సర్పంచ్ బైరు రాములుగౌడ్, గ్రామబీఆర్ఎస్‌పార్టీ అధ్యక్షులు చింతపంటి లింగం యాదవ్, నాయకులు జగన్మోహన్‌రెడ్డి, మల్లారెడ్డి ట్రస్టు ప్రతినిధి వేణుగోవిందుడు పాల్గొన్నారు.

## బీరప్ప స్వామి కళ్యాణ మహోత్సవంలో శేఖర్‌గౌడ్



ప్రత్యేక పూజల్లో పాల్గొన్న శేఖర్‌గౌడ్

**యాచారం, మే 15 ప్రభాతవార్త**
యాచారం మండల పరిధిలోని గునగల్ గ్రామంలో సోమవారం జరిగిన శ్రీ బీరప్ప స్వామి కళ్యాణ మహోత్సవంలో బడుగు బలహీనవర్గాల నాయకులు ఈసీ శేఖర్‌గౌడ్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్బంగా స్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామ ప్రజలంతా సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో సుబిక్షంగా ఉండాలన్నారు. దేవాలయ అభివృద్దికి తన వంతు సహాయ సహకారాలు అందజేస్తానన్నారు. ఈ సందర్బంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆయనను ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో వైస్ ఎంపిపి శ్రీనివాస్‌రెడ్డి,మాజీ వైస్‌ఎంపిపి రామ కృష్ణ యాదవ్,మాజీ డైరెక్టర్ లక్ష్మణ్,కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఉద్యమకారుడికి పరామర్శ

**ఆమనగల్లు, మే15, ప్రభాతవార్త:**
తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమకారుడు వస్పుల జంగయ్య గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. నాగర్‌కర్నూల్ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్, కల్వకుర్తి బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు ఠాకూర్ బాలాజీసింగ్ సోమవారం జంగయ్యను ఆమనగల్లు పట్టణంలోని ఆయన నివాసంలో పరామర్శించారు. బాధితున్ని పరామర్శించి మనోధైర్యం కల్పించారు. కుటుంబ సభ్యులతో మాట్లాడి ఆయన ఆరోగ్య పరిస్థితి, అందుతున్న వైద్యం గురించి అడిగి తెలుసుకున్నారు. జంగయ్య త్వరగా కోలుకోవాలని ఆకాక్షించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు పూసలి భాస్కర్ తదితరులు ఉన్నారు.

# రైతు ఆర్థికంగా ఎదిగితేనే దేశం అభివృద్ధి : ఎమ్మెల్యే అంజయ్య యాదవ్



ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే అంజయ్య యాదవ్

**షాద్‌నగర్, మే 15, (ప్రభాతవార్త) :**
అరుగాలం శ్రమించిన రైతు ఆర్థికంగా ఎదిగినప్పుడే రాష్ట్రమైన దేశమైన అభివృద్ధి చెందుతుందని, అందుకే ప్రతి రైతుకు బీఆర్ఎస్ ప్రభుత్వం అండగా నిలవాలన్న లక్ష్యంతోనే ముఖ్యమంత్రి కేసీఆర్ రైతుల అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని షాద్‌నగర్ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ అన్నారు. సోమవారం పీఏసీఎస్ షాద్‌నగర్ శాఖ ఆధ్వర్యంలో షాద్‌నగర్‌లో ఏర్పాటు చేసిన ప్రభుత్వ ధాన్యం కొనుగో లు కేంద్రాలను ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక మీడియాతో మాట్లాడుతూ... రైతులు పండించిన పంటలను మధ్య వర్తుల ప్రమేయంతో కనీస మద్దతు ధర లేకుండా అమ్ముకోవడంతో చాలా నష్టపో తున్నారని అలా జరగకుండా ప్రభుత్వమే కనీస మద్దతు ధర నిర్ణయించి కొనుగోలు చేసేలా ముఖ్యమంత్రి కేసీఆర్ కృషి చేస్తున్నారని అన్నారు. గ్రామీణ స్థాయిలో అది. కారులు పర్యాటించి రైతులు నష్టపోకుండా వారికి సరియైన అవగాహన కల్పించాలని ఆయన అధికారులకు సూచించారు. రైతు ఆర్థికంగా ఎదిగితేనే రాష్ట్రమైనా, దేశమైనా బాగుంటుందని అన్నారు. ప్రతి రైతు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర పొందాలని ఆయన రైతు లకు సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహకార కోఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ సంస్థ ఛైర్మన్ రాజావరప్రసాద్, సింగిల్ విండో ఛైర్మన్ బక్కన్నయాదవ్, మున్సిపల్ ఛైర్మన్ నరేందర్, మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ నారాయణరెడ్డి, రవీందర్‌రెడ్డి, వ్యవసాయ శాఖ ఏడీ రాజారత్నం, వ్యవసాయ అధికారులు, బీఆర్ ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు ఉన్నారు.

# నూతన సిసి రోడ్డు ప్రారంభించిన ఎమ్మెల్యే మెతుకు ఆనంద్

**ధారుర్ మే15 ,ప్రభాతవార్త :**
గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం పనిచేస్తుందని వికారాబాద్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు,ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ అన్నారు.ధారుర్ మండలంలోని అంతారం ,మోమిన్ కలాన్,మోమిన్ ఖుర్ద్,రాజాపూర్,నాగారం పిసిఎం తండా,గురుదొడ్ల ,దోర్నాల్,దోర్నాల తండా,అంపల్లి ,కుమ్మరిపల్లి,మైలారం,తరిగోపుల,నాసంపల్లి గ్రామాల్లో 2.53 కోట్లతో నిధులతో నూతన వేసిన సిసి రోడ్లను సోమవారం ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ మాట్లాడుతూ....తెలంగాణలో సిఎం కెసిఆర్ బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి అభివృద్ధికి పెద్దపీట వేశారన్నారు.గత ప్రభుత్వాలు చేయని ఎన్నో పనులు ఇప్పుడు చేపడుతున్నామని చేయడం కంటే అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు.సిఎం కెసిఆర్ మంత్రి కెటిఆర్ సూచనల మేరకు అభివృద్ధి,సంక్షేమ కోసం నిరంతరం ప్రజలతోనే ఉంటామన్నారు.ఈ కార్యక్రమంలో ధారుర్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రాజు నాయక్,మాజీ అధ్యక్షుడు వేణుగోపాల్ రెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి రాజు గుప్తా,రైతుబంధు అధ్యక్షుడు వెంకటయ్య,మండల యూత్ అధ్యక్షుడు ,జైపాల్ రెడ్డి,పార్టీ నాయకులు ,కార్యకర్తలు,సర్పంచ్‌లు,ఎంపిటిసిలు పాల్గొన్నారు.

**బిఆర్ఎస్‌లో చేరిన బిజెపి,కాంగ్రెస్ కార్యకర్తలు**

ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ సమక్షంలో సోమవారం దారూర్ మండల పరిధిలోని అంతారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు పట్లోళ్ల నవాజ్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీలో చేరారు.మోమిన్ కర్దు గ్రామానికి చెందిన ధారూర్ మండల బిజెపి ప్రధాన కార్యదర్శి సిహెచ్ అక్షయ్,యువ నాయకులు ,ఆనంద్,నవీన్‌లు,బిఆర్ఎస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిదులు,నాయకులు,కార్యకర్తలు,పాల్గొన్నారు.



మోమిన్ కలన్ గ్రామంలో సిసి రోడ్లు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ఆనంద్

# స్వరాష్ట్రంలో పోలీసు వ్యవస్థ పటిష్టంగా తయారైంది

**-జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి**



బైక్ ర్యాలీని ప్రారంభిస్తున్న జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి



బైక్ ర్యాలీలో పాల్గొన్న కలెక్టర్ నారాయణరెడ్డి, జిల్లా ఎస్పీ కోటిరెడ్డి

**వికారాబాద్, మే 15, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక పోలీసు వ్యవస్థ ఎంతో పటిష్టంగా తయారైందని, సామాజిక సమస్యల ం పరిష్కరించుకుంటూ ముందుకు సాగుతుందని, ఇందులో భాగంగా రోడ్డు ప్రమాదాల నివారణ పై అవగాహన కార్యక్రమాలు చేపట్టి ప్రమాదాలు జరగకుండా నివారించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని సత్య భారతి ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన రోడ్ సేఫ్టీ, హెల్మెట్ వాడకంపై అవగాహన కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ కోటిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. సురక్షితంగా ఉండాలంటే తప్పనిసరిగా ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని, అతివేగం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున యువత వేగాన్ని నియంత్రించుకోవాలని సూచించారు. వేగం కంటే ముందు మనపై ఆధారపడ్డ కుటుంబ సభ్యుల ం గుర్తు చేసుకోవాలని, డ్రంక్ అండ్ డ్రైవ్ వల్ల ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నందున ట్రాఫిక్ నిబంధనల ం పాటిస్తూ పోలీసులకు సహకరించి వాహనదారుల ప్రాణాల ం కాపాడుకోవాలని అన్నారు. వాహనాలు నడిపేటప్పుడు జాగ్రత్తలు పాటిస్తే 90 శాతం సురక్షితంగా ఉండగలుగుతామని అన్నారు. జిల్లా ఎస్పీ కోటిరెడ్డి మాట్లాడుతూ, మానవ తప్పిదాల వల్ల ప్రమాదాలు ఎక్కువగా జరుగుతాయని అన్నారు. ఎక్కువ ప్రమాదాలు సాయంత్రం 6 గంటల ండి 9 గంటల సమయంలో జరుగుతాయని, దీనికి ముఖ్య కారణం డ్రంక్ అండ్ డ్రైవ్ అని అన్నారు. జిల్లాలో ప్రమాదాలు జరగకుండా గట్టి చర్యలు చేపట్టి నియంత్రించడం జరుగుతుందన్నారు. 64 శాంతం ప్రమాదాలు ఎక్కువగా టూ వీలర్స్ నడిపే వారివే ఉంటున్నందున, ఇప్పటి నుంచి ప్రతి ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్ ధరించి సురక్షితంగా ఉండాలన్నారు. పోలీసులు తనిఖీ చేసేటప్పుడు వారికి సహకరించాలని సూచించారు. జిల్లాలో 70 శాంతం మంది టూ వీలర్లు హెల్మెట్ ఉన్నప్పటికిని వినియోగించుకోవడంలేదని తెలిపారు. జిల్లాలో 31 బ్లాక్ పాయింట్స్ గుర్తించడం జరిగిందని, ప్రమాదాలు జరగకుండా ఇప్పటివరకు 176 అవగాహన కార్యక్రమాలు నిర్వహించి జాగ్రుతం చేయడం జరుగుతుందన్నారు. ప్రమాదాలలో 20 నుండి 40 సంవత్సరాల యువకులేనని, దీనికి ముఖ్య కారణం డ్రంక్ అండ్ డ్రైవ్ అని అన్నారు. ప్రమాదాలు తగ్గించేందుకు ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా జిల్లా ఎస్పీ కార్యాలయం ండి స త్య భారతి ఫంక్షన్ హాల్ వరకు పోలీసులు నిర్వహించిన బైక్ ర్యాలీని జిల్లా కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్, పోలీస్ కళాబృందలచే ప్రమాదాల నివారణ పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ మేఘన, ఆర్ అండ్ బి డిఈ శ్రీధర్ రెడ్డి, వికారాబాద్ డిఎస్పి సత్యనారాయణ, పోలీసు సిబ్బంది, మెడికల్ కళాశాల వైద్య విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# లా గ్రాడ్యుయెట్ల నుండి దరఖాస్తులు స్వీకరణ

**ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :**
2023-24 సంవత్సరం అడ్మినిస్ట్రేటివ్ ఆఫ్ జస్టిస్ శిక్షణ పొందుటకు వికారాబాద్ జిల్లాకు చెందిన బిసి కులముకు చెందిన లా గ్రాడ్యుయెట్ల నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగ ఆయన మాట్లాడుతూ....ఏ ఫ్యాకల్టీలో అయిన డిగ్రీ హోల్డర్ మరియు గుర్తింపు పొందిన విద్యాసంస్థల నుండి లా కోర్స్ లా డిగ్రీ పొంది ఉండాలని జులై 2022 నాటికి 23 సంవత్సరాలు నిండి 35 సంవత్సరాల లోబడి ఉండవలేను అభర్థి తల్లిదండ్రులు సంరక్షకుని ఆదాయం గ్రామీణ ప్రాంతము వారికి రూ.లక్ష 50 వేలు ,పట్టణ ప్రాంతం వారికి రూ.2లక్షలు కు మించరాదని అభ్యర్థి గతంలో ఇటివంటి సౌకర్యము వినియోగించుకొని ఉండరాదని పేర్కొన్నారు.బార్ కౌన్సిల్‌లో పేరు నమోదు చేసుకొని ఉండాలి. ఎంపిక అభ్యర్థులు 3 సంవత్సరాలు అడ్మినిస్ట్రేటివ్ ఆఫ్ జస్టీస్ శిక్షణ పొందాలి ఈమూడు సంవత్సరాలకు ఆర్థిక సహాయం కల్పించనున్నట్లు తెలిపారు.శిక్షణ పొందు కాలంలో నెలకు రూ.1000ల చొప్పున స్టైఫండ్ చెల్లించబడును,అడ్వకేట్‌గా ఎన్రోల్మెంట్ ఫీజ్ రూ.585 చెల్లించబడును,లా పుస్తకములు ఫర్నిచర్ కొనుగోలుకు రూ.3వేలు చెల్లిస్తారని ఎంపిక చేయబడు అభ్యర్థుల సంఖ్య మొత్తం 4 ఎంపిక చేయబడిన అభ్యర్థులు శిక్షణ కొరకు జిల్లా న్యాయ స్థానంలో ని ప్రభుత్వ న్యాయవాది పబ్లిక్ ప్రాసిక్యూటర్,అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యుటర్‌కు అనుబంధం చేయబడును అని పేర్కొన్నారు.అభ్యర్థులు నిర్ణిత ప్రోఫార్మా దరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలియజేశారు.ఈ దరఖాస్తులు జిల్లా బిసి అభివృద్ధి అధికారి వికారాబాద్ జిల్లా కార్యాలయం సెకండ్ ఫ్లోర్ రూమ్ ఎస్7లో అనెల 16 నుండి పొందవచ్చును పూర్తి చేసిన దరఖాస్తులతో పాటు అభ్యర్థి పాస్ పోర్ట్ ఫోటో,ఆధార్ కార్డు జిరాక్స్ స్థానిక కుల,ఆదయ ధృవీకరణ పత్రములు ఈనెల 30లోగా జిల్లా బిసి అభివృద్ధి అధికారి,కార్యాలయం వికారాబాద్ సమీకృత జిల్లా కలెక్టర్ కార్యాలయం వికారాబాద్ 2వ అంతస్తు రూమ్ నెంబర్ ఎస్7లో అందజేయాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.



యాలాలలో ఆటల పోటీలను ప్రారంభిస్తున్న ఎంపిపి బాలేశ్వర్‌గుప్తా



వాలిబాల్ ఆడుతున్న క్రీడాకారులు



ఆటల పోటీలలో ఎంపిపి అనుసూయ,జడ్పిటిసి నాగిరెడ్డి



క్రీడా పోటీల ప్రారంభిస్తున్న మున్సిపల్ వైస్‌చెర్మెన్

# క్రీడాకారులను ప్రోత్సహించేందుకు క్రీడలు

**యాలాల మండలంలో...**

**యాలాల మే 15,ప్రభాతవార్త :** సోమవారం యాలాల మండల పరిసత్ అధ్యక్షులు తాళ్లపల్లి బాలేశ్వర్‌గుప్తా సిఎం కప్ ఆటల పోటీలను ప్రారంభించారు.సోమవారం నుంచి బుదవారం వరకు కొనసాగే ఈ పోటీల్లో వాలీబాల్, కబడ్డి, ఖోఖో,అథ్లేటిక్,పట్‌బాల్ పోటీలు నిర్వహించనున్నారు. సోమవారం యాలాల మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో వాలీబాల్ పోటీలు జరిగాయి.హాజరైన ఎంపిపి క్రీడలను ప్రారంభించారు.క్రీడలతో గ్రామీణ ప్రాంతాల్లోని యువకుల్లో,విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెళికితీసేందుకు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు.మూడు రోజుల పాటు జరిగే ఈ ఆటల పోటీల్లో యువకులు, విద్యార్థులు ఎక్కువ సంఖ్యలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎంఇఒ సుధాకర్‌రెడ్డి, ఎంపిడిఒ పుష్పలత,కో అప్షన్ సంఘం జిల్లా అధ్యక్షులు అక్బర్ బాబా,పిఇటీలు విద్యార్థులు,యువకులు పాల్గొన్నారు.

**పెద్దేముల్ మండలంలో..**

**పెద్దేముల్, మే 15, ప్రభాతవార్త:** క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శారీరక ధారుడ్యాన్ని కలిగిస్తాయని వైస్ యంపిపి మధులతశ్రీనివాస్ అన్నారు.సోమవారం పెద్దేముల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలో సీఎం కప్ క్రీడా పోటిలను వైస్ యంపిపి మధులత ప్రారంభించారు.ఈ సందర్బంగా మధులత మాట్లాడుతూ క్రీడాకారులలో దాగియున్న నైపుణ్యాన్ని వెలికితీసేందుకు క్రీడలు ఎంతో దోహదం చేస్తాయని అన్నారు. అంతేగాకుండా క్రీడలు స్నేహసంబంధాలను బలపరుస్తాయని అన్నారు. యంపిడిఒ లక్ష్మప్ప మాట్లాడుతూ సిఎం కప్ క్రీడా పోటీలకు 20 జట్లు ధరఖాస్తులు చేసుకున్నారని అన్నారు. మంగళవారం పైనల్ పోటిలు నిర్వహించి బుదవారం బహుమతులు ప్రధానం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాదికారి వెంకటయ్యగౌడ్, పీఈటీలు పాల్గొన్నారు

**దోమ మండలంలో..**

**దోమ.మే 15 ప్రభాతవార్త :** ఆటల పోటీలలో పాల్గొని ముఖ్యమంత్రి కప్ గెలుచుకోవాలని దోమ మండల పరిషత్ అధ్యక్షురాలు అనుసూయ,జడ్‌పిటిసి నాగిరెడ్డి అన్నారు .సోమవారం నాడు దోమ మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల ఆవరణలో సిఎం కప్ ఆటపోటీలను ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంచుతాయని అన్నారు.ఈ కార్యక్రమములో యంపిడివో జయరాం, మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు రాజిరెడ్డి,వైస్‌యంపిపి మల్లేశం,మండల రైతుసమన్వయ అధ్యక్షులు బి.లక్ష్మయ్య,దోమ యంపిటిసి అనిత యాదయ్య,జిల్లా గ్రంథాలయ డైరెక్టర్ బంగ్ల యాదయ్య, యంయివో హరిశ్చందర్,పాఠశాల చైర్మెన్ జ్యోతిప్రదానోపాద్యాయులు,వ్యాయామఉపాద్యాయులు,పాల్గొన్నారు.

**కొడంగల్ మండలంలో..**

**కొడంగల్,మే 15ప్రభాతవార్త :** క్రీడాకారుల్లో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహిస్తున్నదని మున్సిపల్ వైస్‌చెర్మెన్ ఉషారాజేందర్ అన్నారు.కొడంగల్ మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో మంగళవారం నుంచి మూడు రోజుల పాటు నిర్వహించనున్న సీఎం కప్ 2023 క్రీడ పోటీలను మున్సిపల్‌వైస్ చెర్మెన్ ఉషారాజేందర్ జెండా ఊపి ప్రారంబించారు.ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతు ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సీఎం కప్ మండల స్థాయి క్రీడల్లో క్రీడాకారులు పాల్గొని జిల్లా,రాష్ట్ర స్థాయిల్లో రాణించాలని అన్నారు.పోటీల్లో కబాడీ,వాలీబాల్,కోకో,ఫుట్‌బాల్,అర్లెటిక్స్ పోటీలు నిర్వహింస్తున్నట్లు ఎంపీడీఓ పాండు తెలిపారు.క్రీడల్లో గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలన్నారు.అనంతరం ఎంపీడీఓ పాండు,ఎంఈఓ రాంరెడ్డి,మున్సిపల్ కమీషనర్ ప్రవీణ్‌కుమార్‌రెడ్డిలతో కలిసి క్రీడలను ప్రారంబించారు.ఈ సందర్బంగా మొదటిరోజు మంగళవారం ఉత్సాహభరితంగా నిర్వహించిన వాలీబాల్ పోటీల్లో హస్నాబాద్,కొడంగల్ జట్లు తలపడ్డాయి.కార్య క్రమంలో మిఠాయిరాజేందర్ పాల్గొన్నారు.

## నూతన గ్రామపంచాయతీ నిర్మాణానికి శంకుస్థాపన

**- రూ.20లక్షల ఎన్ఆర్జిఎస్ నిధులతో భవన నిర్మాణం ప్రారంభం**



గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

**శంషాబాద్ మే15,ప్రభాతవార్త :** పెద్దతుప్పర గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న గ్రామపంచాయతీ భవనానికి రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సోమవారం శంకుస్థాపన చేశారు.స్థానిక సర్పంచ్ చిటికెల వెంకటయ్య ఆద్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ప్రకాష్ గౌడ్‌తో పాటు ఎంపిపి జయమ్మ శ్రీనివాస్ ,జడ్పిటిసి తన్విరాజు ముదిరాజ్ ,వైస్ ఎంపిపి నీలం మోహన్ నాయక్ హాజరైయ్యారు. ప్రతి గ్రామంలో ప్రజల అవసరాలు తీర్చడానికి గ్రామపంచాయతీ కార్యాలయాల అవసరం ఎంతో ఉంటుందని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు.ప్రజలకు ఇచ్చిన అవసరం వచ్చిన ముందుగా గుర్తుకు వచ్చేది గ్రామపంచాయతీ కార్యాలయం అక్కడ ఉండే సర్పంచ్ ,పంచాయతీ సభ్యులు కార్యదర్శికి కావలసిన కనీస వసతులతో కార్యాలయాన్ని నిర్మించాలని సూచించారు.సర్పంచ్ చిటికెల వెంకటయ్య మాట్లాడుతూ...ఎన్ఆర్ఐజి నిధుల ద్వారా నూతన పంచాయతీ కార్యాలయం నిర్మించడం ఎంతో సంతోషాన్ని కలిగిస్తుందని తెలిపారు.పంచాయతీ సమావేశాలు గ్రామసభలు ఇతర కార్యక్రమాలను నిర్వహించడానికి అనువైన సౌకర్యాలతో నూతన భవనాన్ని రూపొందిస్తామని తెలిపారు.కార్యక్రమంలో అధికారులు ఉప సర్పంచ్ వెంకటయ్య,గ్రామపంచాయతీ సభ్యులు,గ్రామస్తులు,పాల్గొన్నారు.

## అధికారులు, కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలి

**- జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన కౌన్సిలర్ ప్రభాకర్‌గౌడ్**



జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తున్న కౌన్సిలర్

**తాండూరు, మే 15, ప్రభాతవార్త :**
వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణంలో నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌లో షెడ్లను కూల్చేసి స్క్రాప్‌ను అమ్ముకున్న మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ డిఈ, కాంట్రాక్టర్‌లపై చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కౌన్సిలర్ ప్రభాకర్‌గౌడ్ సోమవారం వికారాబాద్ జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డికి ఫిర్యాదు చేశారు. పట్టణంలోని రైతు బజార్‌లో రూ.7.50కోట్లతో నూతనంగా ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌ను నిర్మిస్తున్నారు. ఈ నిర్మాణ పనులను మార్కెట్ కమిటీ చేపట్టాల్సి ఉండగా ఆ పనులను మున్సిపాల్టీకి అప్పగించారు. మున్సిపల్ పర్యవేక్షణలో పబ్లిక్ హెల్త్ శాఖ ఆద్వర్యంలో టెండర్లను పూర్తి చేశారు. నిర్మాణంలో భాగంగా కాంట్రాక్టర్ నిర్మాణ స్థలంలో ఉన్న గోదాంలను కూల్చివేశారు. అయితే, గోదాంలకు సంబంధించి పైకప్పు రేకులను, ఇనుప రాడ్లను, ఇనుప చువ్వలను ఎలాంటి టెండర్ నోటీసు లేకుండా అధికారులు, కాంట్రాక్టర్ ఇద్దరు కుమ్మక్కై వ్యర్థాలను విక్రయించారని, వారిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కౌన్సిలర్ ప్రభాకర్‌గౌడ్ జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**-యాలాల పిఎసిఎస్ చైర్మన్ సురేందర్‌రెడ్డి**



వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న పిఎసిఎస్ చైర్మన్ సురేందర్‌రెడ్డి

**యాలాల మే 15,ప్రభాతవార్త :**
రైతులు వరి కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని యాలాల పిఎసిఎస్ చైర్మన్ గుర్రాల సురేందర్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం యాలాల మండలంలోని సంగెంఖుర్ధు గ్రామంలో పిఎసిఎస్ ఆద్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాన్ని చైర్మన్ సురేందర్‌రెడ్డి చేతుల మీదుగా ఏర్పాటు చేశారు.ఈ సందర్బంగ ఏర్పాటు చేసిన సమావేశంలో సురేందర్‌రెడ్డి మాట్లాడుతూ రైతులు పండించిన వరిని మద్దతు ధరతో కొనుగోలు చేస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ సర్కార్ అని అన్నారు.కొనుగోలు కేంద్రాల్లో చివరి గింజ వరకూ రైతుల నుంచి కొనడం జరుగుతోందన్నారు.రైతులు ప్రయివేటుగా ధాన్యాన్ని అమ్ముకోకుండా కొనుగోలు కేంద్రాల్లోనే అమ్ముకోవాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్రీలత అనంతయ్యముదిరాజ్,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అనంతయ్య ముదిరాజ్,పిఎసిఎస్ ఇంచార్జి సిఇఒ వేణు,సిబ్బంది మల్లేశం,వెంకట్,గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వేసవి శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయం

**- డిఎస్పీ శేఖర్‌గౌడ్**

**తాండూరు, మే 15, ప్రభాతవార్త :**
విద్యార్థుల కోసం ఉచిత వేసవి శిబిరాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని తాండూరు డిఎస్పీ శేఖర్‌గౌడ్ అన్నారు. వేసవి శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ది అహ్లే సున్నత్ వాల్ జమాత్ ఎడ్యుకేషన్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆద్వర్యంలో తాండూరు పట్టణంలోని గొల్లచెరువులోని అప్పర్ ప్రైమరీ ఉర్దూమీడియం పాఠశాలలో ఏర్పాటు చేసిన ఉచిత వేసవి విద్యా శిబిరాన్ని డిఎస్పీ శేఖర్‌గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్బంగా డిఎస్పీ మాట్లాడుతూ.. విద్యార్థుల కోసం ఉచిత వేసవి శిబిరాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మరోవైపు నిర్వాహకులు మాట్లాడుతూ.. ప్రతి రోజు ఉదయం 8-30గంటల నుండి మధ్యాహ్నం 12-30 గంటల వరకు ఉచిత బోధన నిర్వహించడం జరుగుతందని తెలిపారు. విద్యార్థులకు ఉర్దూ, ఇంగ్లీష్, గణితం, సైన్స్ బోధించడం జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు అజ్మీర్ ఖాన్, జాహెద్ ఫజల్, ఎండి ఖుద్దూస్, ఎండి ముజీబ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.



డిఎస్పీని సన్మానిస్తున్న ప్రతినిధులు